# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

30.12.2025 సంపుటి (volume): 1 పేజీలు : 8 Pages : 8 వెల రూ. 2.00 Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

- ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్
- అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి

ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు. వివరాలు 2లో..

### జనవరి 2కు

# అసెంబ్లీ వాయిదా

### అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం..



### తొలి రోజు వాడీవేడిగా చర్చలు

- హాజరైన సీఎం రేవంత్, విపక్షనేత కేసీఆర్
- వచ్చిన 3 నిమిషాలకే సభ నుంచి వెళ్లిపోయిన కేసీఆర్
- ముందుగా దివంగత నేతలకు సంతాప తీర్మానాలు
- కేసీఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సీఎం వాకబు
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

"తెలంగాణ శాసనమండలి వాయిదా పడింది. వచ్చే ఏడాది జనవరి 2వ తేదీ వరకు వాయిదా పడింది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం 10.30 గంటలకు తొలిరోజు మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అనంతరం సంతాప తీర్మానం ప్రకటించి, మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు మండలి నివాళులర్పించి సంతాపం తెలిపింది. సమావేశాల్లో భాగంగా పలు ఆర్డినెన్స్‌లు, డాక్యుమెంట్లను మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు మండలిలో ప్రవేశపెట్టారు. అనంతరం మండలి సమావేశాలను జనవరి 2వ తేదీకి వాయిదా వేశారు."

**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. మిగతా 3 లో



## ఆరావళి ఉత్తర్వులపై సుప్రీం స్టే

కొత్త కమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం 4



## తనుగుల చెక్ డ్యామ్ పేల్చేశారు

### అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం 3

తన నియోజకవర్గంలోని తనుగుల చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చివేశారని కౌశిక్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చేశారని పేర్కొన్నారు.



3

## కేసీఆర్ ఎందుకు వెళ్లారో.. ఆయననే అడగండి

- వచ్చే సమావేశాల్లోపు మండలి భవనం పూర్తి
- పార్లమెంట్ సెంట్రల్‌హాల్ మాదిరిగా సెంట్రల్ హాల్
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

శాసనసభలో ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ సభకు వచ్చి త్వరగా వెళ్లిపోవడంపై రేవంత్‌రెడ్డి స్పందించారు. కేసీఆర్ వెంటనే ఎందుకు వెళ్లారన్నది ఆయననే అడగాలని చమత్కరించారు.

## బీఆర్ఎస్ హయాంలో పాలమూరుకు అన్యాయం

- పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం
- సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్

.. వివరాలు 3లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్



- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ
- అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీలపై వెనకడుగు
- తెలంగాణ తెచ్చిన నేతగా కేసీఆర్‌ను గౌరవించాలి
- మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్

2



## ఉద్యోగుల పీఆర్సీ ఏమైంది?

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు

హరీష్ రావు విమర్శలు

.. వివరాలు 3లో

### 14 ఏండ్ల తర్వాత

## హంతకుడికి మరణ శిక్ష



మహిళా హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు తీర్పు 2

## సాయిబాబా దేవుడు కాదంటూ ప్రచారం 3

సినీనటి మాధవీలతపై సరూర్‌నగర్‌లో కేసు నమోదు

## అఖండ-2 కనువిప్పు కావాలి



బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్ 2



## అమెరికాలో రోడ్డు ప్రమాదం

గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం 3



4

## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

- సజీవదహనం అయిన చంద్రశేఖర్
- బ్యాగులో నోట్లకట్టలు, బంగారం లభ్యం
- పలు రైళ్ల రాకపోకల్లో ఆలస్యం

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో సోమవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి, ప్రమాదంలో రెండు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్(70) అనే వ్యక్తి సజీవ దహనమయ్యారు. మృతుడికి చెందిన బ్యాగులో భారీగా నగదు, బంగారం ఉన్నట్లు గుర్తించారు. చంద్రశేఖర్ కుటుంబసభ్యుల సమక్షంలో బ్యాగును తెరిచి చూడగా రూ.5.80లక్షల నగదు, బంగారం ఉన్నట్లు నిర్ధరించారు.

## ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం



- కుల్దీప్ సింగ్ సెంగార్‌కు బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు

ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీమ్ ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. 4

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్



- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ
- అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీలపై వెనకడుగు
- తెలంగాణ తెచ్చిన నేతగా కేసీఆర్‌ను గౌరవించాలి
- మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 29:** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే దూషిస్తున్నారు. ఆయన తిట్లు నాకు దీవెనలు. నన్ను తిడితే పడతాను కానీ.. కేసీఆర్‌ను అంటే ఊరుకునేది లేదు. ఆయనకు మంచి పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులు చేయట్లేదు. కాల్వల కోసం పిలిచిన టెండర్లను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని కేటీఆర్ అన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

- ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'
- అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 29:** ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# దారితప్పిన వాళ్లకు అఖండ-2 కనువిప్పు కావాలి

### బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్



**హైదరాబాద్,డిసెంబర్ 29:** ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 -తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. 'అఖండ- 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ- 2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ -2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ-2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు. 'భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే.... సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే.. ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్‌ను పరిపాలిస్తున్నారు కాబట్టే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. సైంటిస్టులను ప్రోత్సహించాం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్‌లో ఉంది. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్‌ను పరీక్షించారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 'అఖండ -2 తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. 'సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలని బండి సంజయ్ సూచించారు.

# 14 ఏండ్ల తర్వాత హంతకుడికి మరణ శిక్ష

### మహిళా హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు తీర్పు

**హైదరాబాద్, డిసెంబర్ 29:** సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్‌నగర్‌లో 2011లో చోటుచేసుకున్న దారుణ హత్యకేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడు కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్‌కి కోర్టు మరణశిక్ష విధించింది. మూడో అదనపు డిస్ట్రిక్ట్ జడ్జ్ మండా వెంకటేశ్వరరావు ఈ కేసులో తుది తీర్పు ఇచ్చారు. మహిళను కత్తితో దారుణంగా పొడిచి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగినట్లు విచారణలో తేలింది. అప్పటి సనత్‌నగర్ పోలీస్ కానిస్టేబుల్ కప్పరి రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తు సమయంలో పటిష్టమైన ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలైంది. నిందితుడికి మరణ శిక్ష విధించడంతో 14 ఏళ్ల తర్వాత బాధితురాలికి న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. సీపీ అవినాశ్ మొహంతి ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ తీర్పుతో మహిళలపై జరిగే హింస ఘటనలపై చట్టపరమైన దృఢమైన సందేశమని పోలీసులు వ్యాఖ్యానించారు.





# సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

### మహిళ ఫిర్యాదుతో ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్

### అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబర్ 29 :** సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నా, తరచూ హెచ్చరికలు చేస్తున్నా... ఎక్కడో ఒక చోట అమాయకులు సైబర్ కేటుగాళ్ల బారిన పడుతునే ఉన్నారు. తాజాగా ఓ బాధితురాలకి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు. ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత దుబాయ్‌కు హవాలా మార్గంలో నగదు బదిలీ చేశారు. మొత్తం 22 సైబర్ కేసుల్లో నిందితులు ఇద్దరు బ్యాంక్ ఖాతాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు సుమారుగా రూ. 3.5 కోట్ల లావాదేవీలు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితుల దగ్గరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే మెయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. అమాయకులను మోసగించే సైబర్ క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రిమినల్స్ అధునాతన సాంకేతికతను ఉపయోగించి అమాయకులను మోసం చేస్తున్నారని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

### కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని



**హైదరాబాద్, డిసెంబర్ 29:** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రాణాంతకంగా చైనా మాంజా

### చైనా మాంజా తగిలి యువకుడి గొంతుకు గాయం

**హైదరాబాద్, డిసెంబర్ 29:** హైదరాబాద్ నగరంలో చైనా మాంజా ఆందోళన కలిగిస్తోంది. చైనా మాంజాలు ప్రాణాలు తీస్తున్నాయనే కారణంతో దాని వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లేకపోవడం వల్ల దానిని అందరూ యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. చాలా తక్కువ ధరకే దొరుకుతుండడంతో అందరూ పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు. అయితే ఇది చాలా మంది ప్రాణాలు తీస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక వ్యక్తి చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా మరో వ్యక్తి చైనా మాంజా వల్ల తీవ్ర గాయాలపాలయ్యాడు. హైదరాబాద్ పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు చార్మినార్ వైపు బైక్ వెళుతున్నాడు. శంషీర్ గంజ్ ప్రాంతంలో చైనా మాంజా అతడి గొంతుకు తగిలి కోసుకు పోయింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# మావోయిస్టుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, డిసెంబర్ 29:** ఇటీవల పట్టుడబడ్డ మావోయిస్టులకు రిమాండ్ పొడిగించారు. పటమట, పెనమలూరు పోలీసులకు చిక్కిన మావోయిస్టు నిందితుల రిమాండ్ సోమవారం ముగియాల్సి ఉంది. అయితే, మావోయిస్టులను మరింత సమగ్రంగా విచారించాలని పోలీసులు భావించారు. ఈక్రమంలో మావోల రిమాండ్ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయాధికారి ఎదుట పోలీసులు హాజరు పరిచారు . ఈ నేపథ్యంలో మావోయిస్టులకు 12వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు న్యాయాధికారి. ప్రస్తుతం నెల్లూరులోని కేంద్ర కారాగారంలో, రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా మావోయిస్టులు ఉన్నారు. వీరిని రిమాండ్‌లోకి తీసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులు అనుకున్నారు. మావోయిస్టులను విచారిస్తే మరికొన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

# జనవరి 2కు అసెంబ్లీ వాయిదా

మొదటి పేజీ తరువాయి

సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి



వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

- పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం
- డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు
- పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం
- సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, డిసెంబర్ 29:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు.ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు



దుష్ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## తనుగుల చెక్ డ్యామ్ పేల్చేశారు

### అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం

**హైదరాబాద్, డిసెంబర్ 29:** హుజూరాబాద్‌లో పెద్ద ఆయకట్టు కొట్టుకుపోయిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. రిపేర్ చేస్తే దాదాపు ఏడు వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని పేర్కొన్నారు. వెంటనే ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలోని తనుగుల చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చివేశారని తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చేశారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతుంటే ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుపడ్డారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అవకాశం కల్పించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారం రేపాయి. మేడిగడ్డ ప్రాజెక్ట్ మాదిరిగానే తనుగుల చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఈ విమర్శతో అసెంబ్లీలో అలజడి రేగింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాంబులు పెట్టి పేల్చారని ఆరోపణలు చేయడం ఏమిటంటూ కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. రికార్డుల నుంచి ఆ పదాలు తొలగించాలంటూ స్పీకర్‌ను కాంగ్రెస్ సభ్యుడు నాగరాజు కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 2023 ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీనికి కొన్ని నెలల ముందు లక్షల కోట్ల రూపాయిలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్‌లోని పలు పిల్లర్లు కుంగాయి. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపానికి కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే.. దీనిపై న్యాయ విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు రెండేళ్ల పాటు విచారించిన ఈ కమిషన్.. తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అయితే మేడిగడ్డ పిల్లర్లు కృంగడానికి బాంబుతో పేల్చడమే కారణమంటూ బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది.

## ఉద్యోగుల పీఆర్సీ ఏమైంది?

### రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు • హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 29:** బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీఏలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా 6 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేదికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్సన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం





**మహబూబాబాద్, డిసెంబర్ 29:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు య-ువతులు దుర్మరణం చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## కేసీఆర్ ఎందుకు వెళ్లారో.. ఆయననే అడగండి

### వచ్చే సమావేశాల్లోపు మండలి భవనం పూర్తి

### పార్లమెంట్ సెంట్రల్‌హాల్ మాదిరిగా సెంట్రల్ హాల్

### చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 29:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తెలీదని.. ఈ ప్రశ్న ఆయననే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులకు సీఎం ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో ఏం మాట్లాడారని వారు అడిగారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కేసీఆర్, తాను మాట్లాడుకున్నది మీకెందుకు చెబుతామని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా అసెంబ్లీకి వచ్చిన వెంటనే కేవలం 5 నిమిషాల్లోనే కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రాంగణంలో శాసనమండలి భవనం పునర్నిర్మాణ పనులను వచ్చే బడ్జెట్ సమావేశాల్లోపు పూర్తిచేయాలనుకుంటున్నామని చెప్పారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ మాదిరి సెంట్రల్ హాల్ ఉంటుందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో ఇక్కడికి యాక్సెస్ ఉంటుందని, మాజీ ఎమ్మెల్యేలకు కూడా సెంట్రల్ హాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి సభ్యుడిని తాము గౌరవిస్తామని చెప్పారు. ఇక.. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సీఎం భేటీ అయ్యారు. అసెంబ్లీలో తమ స్టాట్రజీపై నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేయనున్నారు. బీఏసీ సమావేశంలో అసెంబ్లీ పనిదినాలను బీఏసీ ఖరారు చేయనుంది.

## కొండగట్టుకు రానున్న పవన్

### 3న డిప్యూటీ సీఎం షెడ్యూల్ ఖరారు • అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**జగిత్యాల, డిసెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కల్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కల్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## సాయిబాబా దేవుడు కాదంటూ ప్రచారం

### సినీనటి మాధవీలతకు బిగ్ షాక్ • సరూర్‌నగర్ పోలీసుల కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 29:** ప్రముఖ సినీనటి మాధవీలతకు బిగ్ షాక్ తగిలింది. ఆమెపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సోషల్ మీడియాలో సాయిబాబా దేవుడు కాదని తప్పుడు ప్రచారాలు, వ్యాప్తి చేసినందుకు మాధవీలతపై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నటి మాధవీలతతో పాటు, ఈ ప్రచారానికి పాల్పడిన పలువురు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కూడా ఈ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారు పెట్టిన పోస్టు వల్ల ప్రజల భావోద్వేగాలకు నష్టం జరిగిందని ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మాధవీలతతో పాటు మిగతా యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు. ఈ కేసులోని ఇతర వివరాలను పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో వారి సోషల్ మీడియా ఖాతాలపై నిఘా పెట్టినట్లు సమాచారం. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



**సంపాదకీయం**

# కేసీఆర్ మాటలకు చింతకాయలు రాలేనా?

మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే.. రాలుతయానే అంటారు మాజీ సీఎం కేసీఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్దం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్టు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఈ–కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కేసీఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో.. కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బీఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బీఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కేసీఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కేసీఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కేసీఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్దం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబు తో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయ కుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కేసీఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అందుకేనేమో కేసీఆ ర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడు లను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కేసీఆర్ సహా బీఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయం గా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజలాల పేరుతో రాజకీయానికి పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పనిచేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులగా విస్మరించారు. ఇప్పుడు ప్రజలకోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కేసీఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

# ఆరావళి ఉత్తర్వులపై సుప్రీం స్టే

**కొత్త కమిటీతో ఆరావళిపై అధ్యయనానికి ఆదేశం**




**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం

**కుల్దీప్ సింగ్ సెంగార్‌కు బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు**




న్యూఢిల్లీ, డిసెంబర్ 29: ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీమ్ ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ అత్యాచార కేసులో.. బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఇద్దరు న్యాయవాదులు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మరోవైపు ఇదే విషయమై.. సీబీఐ కూడా సర్వోన్న న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లు వేసింది. కుల్దీప్ బయటకు వస్తే కేసుపై ప్రభావం పడే అవకాశముందని సీబీఐ పేర్కొంది. ఈ వ్యాజ్యంపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జేకే.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. సోమవారం విచారణ చేపట్టింది. బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో 2017లో 17ఏళ్ల ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, నాటి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలాడు. అయితే.. ఈ కేసు విచారణలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2018లో ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టింది. ఆ తర్వాత యూపీ ట్రయల్ కోర్టు, ఢిల్లీ కోర్టులకు మారింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్ దోషిగా తేలడంతో అతనిపై జీవితఖైదు విధించింది న్యాయస్థానం. అయితే.. తాజాగా ఈ కేసులో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. సెంగార్‌కు పోక్సో చట్టం వర్తించదని.. ఢిల్లీ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# భారతీయుల వర్క్ పర్మిట్లు రద్దు చేయాలి

**విషం కక్కిన బంగ్లాదేశ్ ఇంకిలాబ్ మోంచా**

**ఢిల్లీ, డిసెంబర్29:** విద్యార్థి నాయకుడు, ఇంకిలాబ్ మోంచా నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. హాదీ హత్య నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వంపై మండిపడుతోన్న ఇంకిలాబ్ మోంచా.. తాజాగా భారతీయులపై విషం కక్కింది. బంగ్లాలో ఉన్న భారతీయుల వర్క్ పర్మిట్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు యూనస్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడం గమనార్హం. హాదీ హత్యకు న్యాయం చేయాలని కోరుతూ ఇంకిలాబ్ మోంచా పలు డిమాండ్లు చేసింది. తమ నాయకుడి మరణానికి కారణమైన నిందితులు, వారికి సహకరించిన వారిని 24 గంటల్లో అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్‌లో నివాసం ఉంటున్న భారతీయుల వర్క్ పర్మిట్లను రద్దు చేయాలని కోరింది. షేక్ హసీనాను అప్పగించేందుకు భారత్ నిరాకరిస్తే.. ఆ దేశంపై అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు వేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు తమ ఫేస్‌బుక్ ఖాతాలో దీనిపై పోస్ట్ చేసింది. ఈ సందర్భంగా సోమవారం భారీఎత్తున ఆందోళనలకు పిలుపునిచ్చింది. భారత వ్యతిరేకి అయిన 32 ఏళ్ల ఉస్మాన్ హాదీపై డిసెంబరు 12న ఢాకాలో కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని సింగపూర్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ 18న మరణించాడు. హాదీ మృతి వార్త తెలియగానే బంగ్లాదేశ్‌లో పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. మీడియా సంస్థలు, అవామీ లీగ్ కార్యాలయాలపై నిరసనకారులు దాడులు చేశారు. ఈ క్రమంలోనే హాదీని చంపిన ఇద్దరు వ్యక్తులు భారత్‌లోకి ప్రవేశించినట్లు బంగ్లా మీడియాలో కథనాలు వచ్చాయి. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు • క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు**




**తిరుమల, డిసెంబర్ 29:** శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించు కుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని తెలియజేశారు. టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీలలో నిర్దేశించిన సమయానికి మాత్రమే తిరుమలలోని దర్శన ప్రవేశ మార్గాలకు చేరుకోవాల్సి ఉంటుంది. లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించేందుకు డిజిటల్ పేమెంట్ కియోస్క్‌లు ఏర్పాటుచేశాం. నగదురహితంగా స్లిప్పులు పొంది నేరుగా లడ్డూలు తీసుకోవచ్చు. పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్‌లో గదులు కేటాయిస్తున్నాం. కొత్తగా అందుబాటులోకి వచ్చిన వెంకటాద్రి నిలయం (పీఏసీ -5)లో అద్భుత వసతులున్నాయి. భక్తులు గదుల కోసం వేచిచూడకుండా, ఇక్కడ స్నానాదులు ముగించుకుని తమ స్లాట్ ప్రకారం దర్శనానికి వెళ్తే మంచిదని సూచించారు.

# ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

- సజీవదహనం అయిన చంద్రశేఖర్
- బ్యాగులో నోట్లకట్టలు, బంగారం లభ్యం
- పలు రైళ్ల రాకపోకల్లో ఆలస్యం




**విశాఖపట్నం, డిసెంబర్ 29:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో సోమవారం తెల్లవారు–జామున మంటలు చెలరేగి, ప్రమాదంలో రెండు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్(70) అనే వ్యక్తి సజీవ దహనమయ్యారు. మృతుడికి చెందిన బ్యాగులో భారీగా నగదు, బంగారం ఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. చంద్రశేఖర్ కుటుంబసభ్యుల సమక్షంలో బ్యాగును తెరిచి చూడగా రూ. 5. 80లక్షల నగదు, బంగారం ఉన్నట్లు నిర్ధరించారు. చాలా వరకు నోట్లకట్టలు కాలిపోయి ఉన్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ–తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్–చర్లపల్లి(18045), విశాఖ–లింగంపల్లి (12805), విశాఖ–గుంటూరు (17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి–హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.




మెట్‌పల్లి పట్టణంలో నేడో-రేపో పేలడానికి ఓ 'సెక్స్' బాంబ్ సిద్ధంగా ఉందన్న ముచ్చట 'హాట్-హాట్'గా చక్కర్లు కొడుతోంది.! ప్రపంచంలో 'పైస'కు పడని ఆడది.. 'పైట'కు లొంగని మగాడు.. లేడంటారు.! ఈ నేపథ్యంలో రెండు నెలలుగా తనదైన శైలిలో 'హస్కీ'గా.. 'సెక్సీ'గా.. ఏం నువ్ 'మగాడివి కాదా'.? నీకు 'మగతనం లేదా'? అని రెచ్చగొట్టి.. కవ్వించి తానున్న చోటుకి రప్పించి 'హనీ ట్రాప్'లో ఇరికించింది మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ ఒంటరి 'బ్యూటిఫుల్ హాట్ ఆంటీ'.! ఇంకేం ఆమె 'కవ్వింపు'లకు లొంగి'పోయిన' సదరు 'శృంగారపురుషుడు'.. కెమెరా కంట్లో ఇరుక్కు'పోయాడు' పాపం.! అయితే.. ఆ హనీ ట్రాప్ ముఠా నుంచి బాధితుడికి ఫోన్ రావడంతో భయపడి అడిగినంత ఇస్తానని నమ్మబలికి.. ఇంటికి ముఠా సభ్యుడిని వెంట తీసుకెళ్లి, తెలివిగా పోలీసులకు అప్పగించిన వైనం చర్చానీయాంశంగా మారింది.!

- నేటి సాక్షి, కోరుట్ల
(రాధారపు నర్సయ్య)

## 'స్వప్న'లోకంలో ఇరుక్కుంటే ఇంతే!

ఆమె నలభై ఏళ్ల వయసుపైబడ్డా.? పాతికేళ్ల పడుచందంతో.. చూసిన ప్రతీవారినీ తన వలలో 'పడేట్టు' చేసుకుంటుంది.! ఇలాంటి యవ్వారాలను చూసి భరించలేక భర్త.. ఆమెను వదిలించుకునేందుకు 'కోర్టు'నాశ్రయించినట్టు సమాచారం. అత్తింటి నుంచి పుట్టింటికి వచ్చినా తన 'హొయలు' తట్టుకోలేక పుట్టింటోళ్లూ ఆమెను సాగనంపినట్టు ముచ్చట్లు వినిపించాయి. దీంతో ఓ 'ఎక్స్-గులాబీ' పెద్దమనిషి ప్రేమ కానుకగా 'డబుల్ బెడ్ రూం ఇంటిని' వచ్చేలా చేశాడని చెవులు కొరుక్కుంటున్నారు. అప్పటి నుంచి ఆమె స్వేచ్ఛగా తన 'శృంగార సామ్రాజ్యాన్ని' విస్తరించుకున్నట్టు వినిపిస్తోంది. ఈ దశలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన కొందరు 'నేర చరితులతో చేతులు-కాళ్లు' కలిపి ఖతర్నాక్ గేమ్ ప్లాన్‌కు తెరతీశారు. ఆమె తన 'వాక్ చాతుర్యం'తో చాలా మందిని 'పక్కలోకి' రప్పించడం.. 'సెక్స్-వీడియోలు' తీసి 'బ్లాక్ మెయిల్' చేసి లక్షలు సంపాదించడమే పనిగా పెట్టుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ 'స్కెచ్'లో భాగంగానే మెట్ పల్లి పట్టణానికి చెందిన ఈ 'వీఐపీ'పై ఈ హనీ ట్రాప్ ముఠా విసిరిన వలకు ఆయన గత ఆదివారం విసిరారు చిక్కారు.

# సెక్సీ మాటలతో 'కవ్వించి'!

## సెల్ కెమెరాలో 'బంధించి'!!





- మెట్‌పల్లిలో పేలడానికి సిద్ధంగా ఉన్న 'సెక్స్'బాంబ్!?
- 'బ్లాక్ మెయిలర్ల' ఉచ్చు నుంచి త్రుటిలో తప్పించుకున్న 'రియాల్టర్'?
- పోలీసుల అదుపులో నలుగురు లోకల్ 'హనీ ట్రాప్' ముఠా?
- ముఠా నాయకుడు ఎంపీ అరవింద్ శిష్యుడని ప్రచారం!
- ఈ 'ఏడి-టీం లీడర్' ఫోన్‌లో మరో 50 మందికి పైగా 'నీలి-జీవితాలు'?
- పక్కనున్న స్నేహితుడినీ వదలని సదరు 'బ్లాక్ మెయిలర్'!
- మెట్‌పల్లిలో 'హల్‌చల్' సృష్టిస్తోన్న 'హాట్ టాపిక్'

### ఎక్కడ.. ఎలా.. చిక్కుకున్నాడటంటే?

మెట్‌పల్లి పట్టణంలోని 'బచ్ పన్ స్కూల్' ఏరియాలోగల తన తాత్కాలిక 'శృంగార మందిరానికి' కవ్వించి పిలిపించుకుంది. పాపం.! ఆ 'శృంగార బాధితుడు' తన 'కెపాసిటీ' నిరూపించుకుందామని ఆ మందిరంలోకి వెళ్లాడు. అప్పటికే వారు రహస్య ప్రాంతాల్లో 'సెల్ ఫోన్'ను అమర్చి ఓ 15 నిమిషాల నిడివి 'శృంగార క్రీడ'ను రికార్డు చేశారు. బ్యాడ్ లక్.. ఆయన సేద దీరక ముందే అతని 'సెల్ ఫోన్' మోగడంతో అటెంట్ చేశారు. ఆ కాల్ లో అతని 'క్రీడా వినోదాన్ని వీడియో' తీశామన్న సంగతి 'బ్లాక్ మెయిలర్లు చెప్పడంతో గుండె గుభిల్లుమంది.

### రూ.పది లక్షలివ్వు.. రూ.ఐదు లక్షలిస్తా!

సొసైటీలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్న తనకు.. ఈ 'శృంగార



క్రీడా వీడియో' సోషల్ మీడియాలో చక్కర్లు కొడితే తన కెరీర్ ఏం కాను? అని భయపడ్డాడు. అతని భయాన్ని 'క్యాష్' చేసుకునేందుకు సదరు 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్లు' తమ పాచికను మరోసారి విసిరి తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ఇప్పటికిప్పుడు పది లక్షలు ఇచ్చుకోలేను గానీ.. ఓ ఐదు లక్షలు మాత్రమే ఇస్తానని బాధితుడు కాళ్లబేరానికొచ్చాడు. కుదరనే కుదరదని కరాఖండిగా చెప్పడంతో ఆఖరికి రూ.ఏడున్నరకు బేరం కుదుర్చుకున్నాడు. ఈ డీల్ కు ఒప్పుకున్న బాధితుడు తన ఇంటికి వస్తే పేమెంట్ ఇస్తాని రమ్మన్నాడు.

### నమ్మబలికి.. పోలీసులకప్పగించి..

వలకు చిక్కిన చేప యాడికి వెళ్తుందనుకున్న జాలరి లాగా.. సదరు 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' టీం లీడర్ తన అనుచరుడిని బాధితుడి వెంట పంపించాడు. ఇంటికొచ్చిన బాధితుడు 'డబ్బులు తెస్తానని' లోపలికి వెళ్లి తనకు జరిగిన వృత్తాంతాన్ని మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్ ముందు వెళ్లబోసుకున్నాడు. దానికాయన వెంటనే స్పందించి ఇంటి వద్ద నిరీక్షిస్తున్న ఒక ముఠా సభ్యుడిని అదుపులోకి తీసుకుని బాధితుడి నుంచి 'ఫిర్యాదు' చేయించుకున్నారు. అతని ద్వారా మిగిలిన ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. అయితే.. ప్రమాదాన్ని పసిగట్టిన 'టీం-లీడర్' అట్నుంచి అటే పోలీసులకు దొరక్కుండా జంప్ అయ్యాడని తెలిసింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి నుంచి జరిగిన పోలీసుల ప్రత్యేక మర్యాదల వల్ల ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠా వివరాలన్నీ బహిర్గతమైనట్టు తెలిసింది.!

### ముఠా లీడర్.. ఎంపీ అరవింద్ శిష్యుడంట!

ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠా నాయకుడు ఇదివరకే నేర చరితుడని పోలీసు రికార్డుల్లో ఉందని తెలుస్తోంది. రౌడీ షీటర్ గా మెట్ పల్లిలో చిరపరిచితుడని.. ముఖ్యంగా నిజామాబాద్ ఎంపీ అరవింద్ శిష్యుడని 'ఎడి-టీం-లీడర్' అని స్వయానా బీజేపీ లీడర్లే పేర్కొంటున్నారు. కరుడుగట్టిన హిందూత్వ నాయకుడిగా.. పార్టీ ఖట్టర్ గా చెలామణి అవుతుంటాడని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇది సమాజం కోసం వేసిన వేషమని.. ఒరిజనల్ గా.. 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠా ను ఈ 'కి-లేడి' సాయంతో లక్షలు సంపాదిస్తున్నారటన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుంది. అతని ఈ ముఠా



లో ఒక్క బీజేపీ వారే గాకుండా బీఆర్ఎస్ నుంచి ఓ మాజీ ఉప సర్పంచ్ కూడా కీలకపాత్ర పోషిస్తున్నట్టు ముచ్చట్లు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇందులో ఇంకో ముఖ్యుడు ఓ విలేకరి కూడా ఏ3 స్థానం సంపాదించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరు ఇవేగాక 'సెటిల్ మెంట్-దందా' కూడా జోరుగా చేస్తుంటరని చెబుతున్నారు. ఒకదశలో ఈ టీం లీడర్ తన పక్కనుండే వారినీ వదిలే రకం కాదని ప్రచారం జరుగుతోంది. తేడా వస్తే ఖతంబట్టిచ్చేందుకు కూడా వెనకాడటన్న ముచ్చట్లు పెట్టుకుంటున్నారు.

### అతని ఫోన్ లో ఓ 50 మందికి పైగా 'నీలి-జీవితాలు'

పోలీసుల అదుపులో ఉన్న ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠా నాయకుడి ఫోన్ లో 50 మందికి పైగా 'నీలి-జీవితాలు' రికార్డై ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఈ 'కి-లేడి'ని ప్రత్యేక మర్యాదలతో అడిగితే.. తనకేం తెలీదని.. అంతా మా నాయకుడు చెప్పినట్టే చేశానని.. తనదేం తప్పులేదని పేర్కొన్నట్లు సమాచారం. కాగా, నైటంతా గాలించి పట్టుకున్న నాయకుడిని విడిపించుకునేందుకు పెద్ద ఎత్తున 'రాజకీయ పైరవీ'లు మొదలయ్యాయి. కానీ, సీఐ అనిల్ కుమార్ ఎవరీ మాటా వినకుండా 'డ్యూటీ ఫస్ట్' అని భావించి.. 'నాకు టీం లీడర్ ఫోన్' తెచ్చివ్వండి వదిలేస్తా.. లేదా సక్కగ నడువుండ్రని.. అని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలో పోలీసులు ఎంత విచారణ చేసినా పరారవుతున్నప్పుడు తన ఫోన్ పోయిందని పదేపదే చెబుతుండంపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ఆ 'మిస్ ఐందన్న ఫోన్'లో ఎందరో ప్రముఖుల 'నీలి-జీవితాలు' ఉన్నాయని పోలీసుల విచారణలో తేలినట్టు తెలిసింది. అయితే, ఇది చాలా 'సెన్సిటివ్ ఇష్యూ' ఐనందున.. ఆచి తూచి విచారించి కేసును పకడ్బందీగా నమోదు చేయాల్సిన అవసరం ఉందని సీఐ అనిల్ కుమార్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయ ఒత్తిడిలకు తలూపితే.. ఇంకెందరో మళ్లీ మళ్లీ 'హనీ ట్రాప్'లో ఇరుక్కునే అవకాశం ఉంటుందని ఆయన ఆలోచిస్తున్నట్టు బయట అనుకుంటున్నారు. ఏది ఏమైనా.. ఏ క్షణాన్నైనా మెట్ పల్లిలో 'సెక్స్' బాంబ్ పేలడానికి సిద్ధంగా ఉందని 'హాట్ హాట్'గా ముచ్చటించుకుంటున్నారు.. చూద్దాం.. రేపటి రోజున ఏం జరుగుతుందో!?




# టీసీఎస్ టు అమెజాన్..
## లక్ష మందికిపైగా ఉద్యోగులు అవుట్

## ఐటీ లేఆఫ్స్ @2025

టెక్ రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది. కృత్రిమ మేధ (AI) ప్రవేశం, దేశాల మధ్య నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు వెరసి ప్రపంచవ్యాప్తంగా ఐటీ (IT) సెక్టార్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. చిన్న కంపెనీల నుంచి మొదలుకొని దిగ్గజ టెక్ సంస్థల వరకు అన్నీ తమ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేస్తూ.. మానవ వనరుల్ని క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా వేల సంఖ్యలో ఉద్యోగులు కొలువులను కోల్పోతున్నారు. టెక్ సెక్టార్‌లో కొనసాగుతున్న కొలువుల కోతలు (Layoffs) ఉద్యోగులు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ ఏడాది ఐటీ కంపెనీలు లక్ష మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు ఓ అధ్యయనంలో వెల్లడైంది.

Layoffs.fyi ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 551 టెక్ కంపెనీలు ఈ ఏడాది 1.22 లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగించాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) మొదలుకొని అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, సేల్స్‌ఫోర్స్, హెచ్‌పీ, యాపిల్, మెటా, గూగుల్.. వంటి పెద్దపెద్ద సంస్థలు ఖర్చు తగ్గించుకునేందుకు ఎడాపెడా ఉద్యోగులను తొలగించాయి.



**అమెజాన్..**

ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ (Amazon) ఈ ఏడాది అక్టోబర్‌లో దాదాపు 14,000 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కంపెనీ చరిత్రలోనే ఇదే అతిపెద్ద ఉద్యోగాల కోత. ఈ లేఆఫ్స్ ప్రభావం సంస్థలోని దాదాపు అన్ని విభాగాలపై పడింది. క్లౌడ్ సర్వీసెస్, డివైజెస్, రిటెయిల్, అడ్వర్టైజింగ్, గ్రాసరీస్ విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితమయ్యారు.

**మైక్రోసాఫ్ట్..**

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ (Microsoft) కూడా భారీగా ఉద్యోగుల తొలగించింది. ఈ ఏడాది ఏకంగా 15 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటువేసింది. ఇందులో ఒక్క జులైలోనే 9 వేల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారు.

**టీసీఎస్..**

కృత్రిమ మేధ (AI) రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమా అని దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. ఈ క్రమంలో భారత అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్ (TCS) కూడా వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించింది. తమ మొత్తం ఉద్యోగుల్లో 2 శాతానికి సమానమైన 12 వేల మంది ఉద్యోగులపై టీసీఎస్ వేటు వేసింది. టీసీఎస్ ప్రకటన ఐటీ ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురిచేసింది.

**ఇంటెల్..**

ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ (Lip-Bu Tan) బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో సంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తోంది. ఈ ఏడాది జులైలో తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం తగ్గించుకుంటున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2024 చివరికి 1,09,800 గా ఉండగా.. 2025 చివరికి 75 వేలకు పరిమితం చేయాలని నిరయించుకుంది. వీటితోపాటూ పలు సంస్థలు కూడా ఏఐ పేరుతో భారీగా కొలువల కోతకు తెగబడ్డాయి. ఏఐ వినియోగం నేపథ్యంలో 4 వేల మంది కస్టమర్ సపోర్ట్ సిబ్బందిని తొలగిం చినట్లు సేల్స్‌ఫోర్స్ తెలిపింది. ఏఐతోనే తమ పని ఎక్కువగా సాగుతున్నట్లు కంపెనీ సీఈఓ చెప్పుకొచ్చారు. అయితే త్వరలో మరికొంత మందిని నియమించుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. పర్సనల్ కంప్యూటర్లను తయారు చేసే హెచ్‌పీ కూడా సుమారు 6 వేల మంది వరకు ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు ప్రకటించింది. యాపిల్, మెటా, గూగుల్, వెరిజోన్, సీమెన్స్ వంటి సంస్థలు కూడా భారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. వెరిజోన్ 13 వేల మందికిపైగా తొలగించనున్నట్లు నవంబర్ నెలలో ప్రకటించింది. సీమెన్స్ 6వేల మందిని తొలగించనున్నట్లు తెలిపింది.

# రెండు రోజులు మాత్రమే ఛాన్స్..
# లేదంటే ఇబ్బందులు తప్పవు..




మన దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు, పాన్ కార్డు చాలా ముఖ్యం. ఈ రెండు కార్డులు లేకుంటే ప్రభుత్వ పథకాలు పొందడంలో గానీ, గుర్తింపు విషయంలో గానీ, ట్రాన్సాక్షన్స్ విషయంలో గానీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే.. ప్రతి భారతీయ పౌరుడు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తప్పనిసరిగా కలిగి ఉంటాడు. అయితే, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ప్రతి ఒక్కరూ ఆధార్, పాన్ కార్డులను లింక్ చేయాల్సి ఉంది. ఈ లింకింగ్ ప్రాసెస్ ఉచితంగా చేసుకోవడానికి మరో రెండు రోజులు మాత్రమే అవకాశం ఉంది. ఈ గడువు దాటితే పాన్ కార్డ్, ఆధార్ కార్డు ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిర్ణీత గడువులోగా పాన్-ఆధార్ కార్డ్ లింక్ చేయకపోతే పాన్ కార్డ్ సేవల్లో అంతరాయం ఏర్పడటం గానీ, ఆర్థిక లావాదేవీల నిలుపుదల, ఇతర సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే వీలైనంత త్వరగా పాన్-ఆధార్ కార్డ్ లింక్ చేసుకోండని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి.

**గడువు దాటితే ఏమవుతుంది..?**

ఏప్రిల్ 3, 2025న ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం అక్టోబర్ 1, 2024న లేదా ఆ తరువాత పాన్ కార్డులు పొందిన వారు డిసెంబర్ 31, 2025 లోపు తమ పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలి. నిర్ణీత తేదీ కంటే ముందుగా పాన్ కార్డ్ తీసుకున్న వారికి లింక్ కోసం గడువును మే 31, 2024 వరకు మాత్రమే ఇచ్చింది ఆదాయపు పన్ను శాఖ. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఆధార్-పాన్ కార్డు లింక్ చేయకపోవడం ఆర్థిక పరమైన లావాదేవీలు నిలిపివేయడం, ప్రభుత్వ పథకాలకు సంబంధించి యాక్సెస్ ఉండదు. అలాగే గడువు ముగిసిన తరువాత పాన్-ఆధార్ లింక్ చేయడానికి రూ. 1000 ఛార్జీ చేయబడుతుంది. గడువులోగా లింక్ చేసుకోవడానికయితే ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు.

**పాన్-ఆధార్ లింక్ చేయకపోతే..**

నిర్ణీత గడువులోగా పాన్ కార్డ్-ఆధార్ కార్డు లింక్ చేయకపోతే.. ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమస్యలు ఎదుర్కునే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడం కష్టమవుతుంది. రిఫండ్‌లు నిలిచిపోయే అవకాశం ఉంది. పన్ను చెల్లింపులకు సంబంధించి సమస్యలు ఉత్పన్నమవుతాయి. టీడీఎస్, టీసీఎస్ రేట్లు ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది. అలాగే, పన్ను చెల్లింపుదారులు ఫామ్ 26ఏఎస్ కు యాక్సెస్‌ను కోల్పోయే అవకాశం ఉంది. టీడీఎస్, టీసీఎస్ సర్టిఫికెట్ పొందడంలో కష్టంగా ఉంటుంది.

బ్యాంకింగ్ పనులు, ఆర్థిక లావాదేవీలు కూడా ప్రభావితమవుతాయి. పాన్ కార్డ్ సేవలకు అంతరాయం ఏర్పడటం వలన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులను పొందలేరు. రూ. 50,000 కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేయలేరు. అలాగే రూ. 10,000 కంటే ఎక్కువ బ్యాంకు లావాదేవీలను నిర్వహించలేరు. కేవైసీ చేయడంలోనూ ఇబ్బందులు వస్తాయి. ప్రభుత్వ సేవలు పొందడంలోనూ కష్టతరమవుతుంది. మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీలలో పెట్టుబడులు నిలిపివేసే అవకాశం ఉంది. ఇలా అనేక రకాల సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున నిర్ణీత గడువులోగా అంటే డిసెంబర్ 31వ తేదీలోపు పాన్ కార్డ్-ఆధార్ కార్డ్ తప్పకుండా లింక్ చేయండి.

# రోజూ రూ.10 తో డైలీ సిప్
# పెట్టుబడులు పెట్టే అవకాశం

భారత్‌లో పెట్టుబడి సంస్కృతిని పెంచేందుకు ఫోన్‌పే వెల్త్ ప్లాట్‌ఫాం కొత్త అధ్యాయం ప్రారంభించింది. రోజుకు కేవలం రూ. 10 నుంచి మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే 'డైలీ SIP (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ఫీచర్‌ను పరిచయం చేసింది.

ఈ ఫీచర్ ద్వారా సామాన్యులు కూడా సులభంగా దీర్ఘకాలిక ధన సృష్టికి బాటలు వేసుకోవచ్చు. ఫోన్‌పే యాప్‌లో UPI ఆటోపే ద్వారా ఆటోమాటిక్‌గా రోజువారీ పెట్టుబడులు చేయవచ్చు. ఈక్విటీ, గోల్డ్, మల్టీ-ఆసెట్ వంటి వివిధ ఫండ్లలో రిస్క్ స్థాయి ఆధారంగా ఎంచుకోవచ్చు. ఎప్పుడైనా మొత్తాన్ని పెంచడం, తగ్గించడం, పాజ్ చేయడం లేదా ఆపడం కూడా సాధ్యమే.




భారత మ్యూచువల్ ఫండ్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. అక్టోబర్ 2025లో నెలవారీ SIPలు రూ. 29,000 కోట్లు దాటాయి (AMFI డేటా). గత 5 ఏళ్లలో 30% వార్షిక వృద్ధి చెంది.. ఇప్పుడు 9.45 కోట్ల SIP అకౌంట్లు ఉన్నాయి. రూపీ కాస్ట్ యావరేజింగ్ ద్వారా మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ లభిస్తుందని ఫోన్‌పే వెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్స్ హెడ్ నీలేష్ డి. నాయక్ తెలిపారు. ఫోన్‌పే వెల్త్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (SEBI రిజిస్టర్డ్) ద్వారా స్టాక్స్, మ్యూచువల్ ఫండ్లు, వెల్త్ బాస్కెట్లు అందిస్తోంది.

# రక్షణ రంగంలో అదానీ గ్రూప్
# రూ. 1.8 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు

అదానీ గ్రూప్ భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి భారీ పెట్టుబడులు పెట్టనుంది. రక్షణ ఉత్పత్తుల తయారీలో రూ. 1.8 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని గ్రూప్ యోచిస్తోందని సమాచారం. మానవరహిత అటానమస్ వ్యవస్థలు (యూఏవీలు), అడ్వాన్స్డ్ గైడెడ్ ఆయుధాలు, సెన్సర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీపై ఈ సంస్థ ప్రధాన దృష్టి సారించనుంది.

అలాగే కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కార్యకలాపాలు, విమాన ఇంజిన్ల నిర్వహణ-మరమ్మతు-ఓవర్‌హాలింగ్ (ఎంఆర్‌ఓ), శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై పనిచేయనుంది. అటానమస్ వ్యవస్థల వల్ల యుద్ధాల్లో సైనికుల ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చనేది అదానీ గ్రూప్ ఆలోచన.

ఈ ఏడాది గ్రూప్ రూపొందించిన 'ద్రిష్టి-10' యూఏవీలు ఇప్పటికే భారత నౌకాదళంలో చేరాయి. ఇవి నిఘా, పరిశీలన, ప్రత్యర్థి కదలికలను గుర్తించడంలో ఉపయోగపడుతున్నాయి.




అదానీ తయారు చేసిన ప్రత్యర్థి డ్రోన్లను పసిగట్టే వ్యవస్థలపై రక్షణ బలగాల పరీక్షలు పూర్తయ్యాయి. 2026లో అటానమస్ వ్యవస్థల ఉత్పత్తిని మరింత పెంచనుంది. ఈ పెట్టుబడులతో భారత్ రక్షణ రంగంలో స్వావలంబన (ఆత్మనిర్భర్ భారత్) లక్ష్యానికి దగ్గరవుతుందని భావిస్తున్నారు.

# కెప్టెన్‌గా మళ్లీ రోహిత్‌శర్మ..?

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి వన్డే సారథ్య బాధ్యతలు చేపట్టబోతున్నాడా? టీ20 జట్టు నుంచి తప్పించిన శుభ్‌మన్ గిల్ వన్డే కెప్టెన్సీపై వేటు పడనుందా? అంటే సోషల్ మీడియాలో అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ ఏడాదే కెప్టెన్‌గా రోహిత్ శర్మ ప్రయాణానికి తెరదించుతూ.. కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ నియమించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా పర్యటనతో శుభ్‌మన్ గిల్ వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో సెలెక్టర్లు వివరణ ఇచ్చారు. వన్డే ప్రపంచకప్ 2027 వరకు కోహ్లీ, రోహిత్ జట్టులో కొనసాగడంపై సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొత్త సారథిని సిద్ధం చేయాలనుకున్నామని చెప్పారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే సారథ్య బాధ్యతలు అప్పగించారు. అయితే శుభ్‌మన్ గిల్ ఇటీవల పేలవ ఫామ్‌తో పాటు ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు. దాంతో అతను టీ20 ప్రపంచకప్ 2026 ఎంపిక చేయలేదు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఈ క్రమంలో ఓ సోషల్ మీడియా పోస్ట్ నెటిజన్లలో గందరగోళం సృష్టించింది. రోహిత్ శర్మను తిరిగి భారత వన్డే సారథిగా నియమించేందుకు బీసీసీఐ సిద్ధమైందని, ఇప్పటికే ఈ విషయమై రోహిత్ శర్మతో మాట్లాడిందని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియాను రోహిత్ శర్మనే నడిపించబోతున్నాడని పేర్కొన్నారు. 'కెప్టెన్ రోహిత్ శర్మ ఈజ్ బ్యాక్. సెలెక్టర్లు అతనితో మాట్లాడుతున్నారు. ప్రపంచకప్ నేపథ్యంలో వన్డే సారథ్య బాధ్యతలు చేపట్టాలని కోరుతున్నారు.'అని ఆ పోస్ట్‌లో తెలిపారు.

### 50 రికార్డులు నెలకొల్పిన రోహిత్ శర్మ

రోహిత్ శర్మకు 2025 సంవత్సరం అద్భుతంగా కలిసొచ్చింది. అతడి కెప్టెన్సీలో భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను అందించాడు. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై రోహిత్ 76 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అందుకుగానూ అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రోహిత్ శర్మ ఈ ఏడాది షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న ఒక పెద్ద రికార్డును బద్దలు కొట్టాడు. పాకిస్థాన్ బ్యాట్స్‌మెన్ గత 10 సంవత్సరాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ ఖాతాలో ప్రస్తుతం 355 వన్డే సిక్స్‌లు ఉన్నాయి. అఫ్రిది 351 సిక్స్‌లు కొట్టాడు. రోహిత్ శర్మ సేనా దేశాలలో (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను మొత్తం 14 వన్డే సెంచరీలు సాధించాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ (15,933). ఓపెనర్‌గా భారత్ తరపున సంయుక్తంగా అత్యధిక సెంచరీలు (45). సచిన్ సైతం ఓపెనర్‌గా ఇదే రికార్డ్.





## అండర్- 19 వరల్డ్‌కప్ కెప్టెన్‌గా ఆయూశ్ మాత్రే

### అండర్- 19 వరల్డ్‌కప్ భారత్ జట్టు ప్రకటన

2026 అండర్ 19 వరల్డ్‌కప్ టోర్నమెంట్‌కు భారత జట్టును బీసీసీఐ తాజాగా ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టును బోర్డు శనివారం అనౌన్స్ చేసింది. ఈ జట్టుకు ఆయూశ్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. విహాన్ మల్హోత్ర వైస్ కెప్టెన్‌గా ఎంపికైయ్యాడు. ఈ జట్టులో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా ఉన్నాడు. అయితే వరల్డ్‌కప్ కంటే ముందు యంగ్ టీమ్‌ఇండియా, సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో ఆడనుంది. ఆ సిరీస్‌కు కూడా ఇదే జట్టుతో భారత్ బరిలోకి దిగనుంది. కాగా, ఈ వరల్డ్‌కప్ టోర్నమెంట్ జనవరి 15న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 06న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 5సార్లు ఛాంపియన్ అయిన టీమ్‌ఇండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. భారత్ గ్రూప్ బీలో ఉంది. భారత్‌తోపాటు ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, యుఎస్‌ఏ మరియు బంగ్లాదేశ్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో భారత్ సహా 16 జట్లు పాల్గొననున్నాయి. ఈ జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ముందుగా గ్రూప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. తర్వాత ఆ తర్వాత సూపర్ సిక్స్ దశ మ్యాచ్‌లు ఉంటాయి. ఆ తర్వాత సెమీ-ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్‌లు హరారే ఆతిథ్యమివ్వనుంది. ఈ వరల్డ్‌కప్‌లో భారత్ తన తొలి మ్యాచ్ %ఖూూ%తో ఆడనుంది. జనవరి 15న బులావాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఈ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత కూడా అదే వేదికపై 17న బంగ్లాదేశ్‌తో, జనవరి 24న న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా గ్రూప్ మ్యాచ్‌లు ఆడనుంది. కాగా, అండర్ 19 వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2000, 2008, 2012, 2018, 2022 ఎడిషన్లలో భారత్ టైటిళ్లు నెగ్గింది. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచింది. ఆయుశ్ మత్రే, విహాన్ మల్హోత్ర ఇద్దరు ఆటగాళ్లు మణికట్టు గాయాలకు గురయ్యారు. దీంతో దక్షిణాఫ్రికా పర్యటనకు ఈ ఇద్దరూ దూరం కానున్నారు. దీంతో ఈ సిరీస్‌కు వైభవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక ఆయూశ్, విహాన్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కొన్ని రోజులు ఉండి చికిత్స తీసుకుంటారు. అయితే అండర్- 19 ప్రపంచ కప్ సమయానికి మళ్లీ ఈ ఇద్దరూ జట్టులో చేరతారు. భారత్‌కు ఇప్పటికాదా ఐదుగురు కెప్టెన్లు అండర్ - 19 టైటిల్ అందించారు. గతంలో మహ్మద్ కైఫ్ (2000), విరాట్ కోహ్లీ (2008), ఉన్ముక్త్ చంద్ (2012), పృథ్వీ షా (2018), యష్ దుల్ (2022) టీమ్‌ఇండియాను ఛాంపియన్‌గా నిలిపారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో ఆయూశ్ మాత్రే కూడా చేరాలని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ భావిస్తున్నారు.

భారత యు19 జట్టు : ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ ఎ. పటేల్, మహ్మద్ ఈనాన్, హెనిల్ పటేల్, డి. దీపేష్, కిషన్ కుమార్ సింగ్, ఉదవ్ మోహన్

## నెహ్రూ స్టేడియం కూల్చివేతకు గ్రీన్ సిగ్నల్



అసోం క్రీడా చరిత్రలో ఒక శకం ముగియబోతోంది. దాదాపు 60 ఏళ్ల పాటు ఎన్నో అద్భుత ఘట్టాలకు వేదికగా నిలిచిన గువాహటిలోని నెహ్రూ స్టేడియం త్వరలోనే కనుమరుగు కానుంది. అసోం క్రీడలకు ఒక గుండెలా నిలిచిన ఈ స్టేడియాన్ని పూర్తిగా కూల్చివేసి, దాని స్థానంలో అత్యాధునిక హంగులతో కొత్త స్టేడియాన్ని నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ భారీ మార్పుకు అసోం క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. పాత జ్ఞాపకాలను చెరిపేసి సరికొత్త ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా దీన్ని మార్చబోతున్నారు. ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాలను పూర్తిగా తొలగించి, ఫిఫా అలాగే ఒలింపిక్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఈ కొత్త స్టేడియాన్ని తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం ఏకంగా రూ. 765 కోట్లు కేటాయించింది. ఈ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి దక్కించుకుంది. పాత స్టేడియం స్థానంలో ఫుట్ బాల్ గ్రౌండ్, ప్రాక్టీస్ ఫీల్డ్స్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక సౌకర్యాలు రాబోతున్నాయి. అయితే కొత్త స్టేడియానికి పేరు మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అసలు ఈ స్టేడియం కథ 1962లో మొదలైంది. 1962 జూలై 16న అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీద దీన్ని ప్రారంభించారు. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ స్టేడియం అప్పట్లో ఈశాన్య భారతంలోనే అతిపెద్ద ఔట్ డోర్ స్టేడియంగా పేరు తెచ్చుకుంది. అసోం క్రికెట్ అసోసియేషన్‌కు, అక్కడి క్రీడాకారులకు ఇది ఎంతోకాలం ప్రధాన కేంద్రంగా సేవలు అందించింది. రాధా గోవింద బారువా వంటి ప్రముఖులు దీని నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. క్రికెట్ అభిమానులకు ఈ స్టేడియంతో విడదీయరాని అనుబంధం ఉంది. 1983లో ఇక్కడ భారత్, వెస్టిండీస్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జరిగింది. మొత్తంగా 14 అంతర్జాతీయ వన్డేలకు ఈ మైదానం ఆతిథ్యం ఇచ్చింది. సచిన్ తెందూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గావస్కర్, వివియన్ రిచర్డ్స్, సౌరభ్ గంగూలీ వంటి దిగ్గజాలు ఇక్కడ ఆడారు. చివరిసారిగా 2010లో భారత్- న్యూజిలాండ్ మధ్య ఇక్కడ మ్యాచ్ జరిగింది. కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్ బాల్ చరిత్ర కూడా ఈ స్టేడియానికి ఉంది. కేవలం క్రికెట్, ఫుట్‌బాల్ మాత్రమే కాకుండా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, జూడో వంటి అనేక క్రీడలకు ఇది ప్రధాన వేదికగా నిలిచింది. అసోం స్పోర్టింగ్ లైఫ్‌కు ఇది సెంటర్ పాయింట్ అని చెప్పవచ్చు. క్రీడలతో పాటు లతా మంగేష్కర్, మహమ్మద్ రఫీ వంటి గాయకుల కచేరీలు, రాజకీయ సభలు కూడా ఇక్కడ జరిగాయి. గత ఆరు దశాబ్దాలుగా అసోం ప్రజల సామాజిక జీవితంలో ఈ నెహ్రూ స్టేడియం ఒక భాగమైపోయింది. ఇప్పుడు పునర్నిర్మాణ పనుల కోసం డిసెంబర్ 25 లోపు స్టేడియం కాంప్లెక్స్‌లోని ఆఫీసులన్నీ ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కొత్తగా రాబోయే స్టేడియంలో సుమారు 25 వేల మంది కూర్చునే సామర్థ్యం ఉంటుంది. ఆడిటోరియం, స్పోర్ట్స్ హాస్టల్, కమర్షియల్ స్పేస్ లు కూడా ఇందులో ఉంటాయి. పాత స్టేడియం కూలిపోయినా, అది మిగిల్చిన క్రీడా జ్ఞాపకాలు మాత్రం చరిత్ర పుటల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

## సొంత బోర్డుపై దావా వేసిన సౌతాఫ్రికా క్రికెటర్!



సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు (సీఎస్ఏ)పై ఆ జట్టు సీనియర్ ప్లేయర్ తబ్రైజ్ షమ్సీ దావా వేసాడు. ఈ న్యాయ పోరాటంలో అతనికి అనుకూలంగా తీర్పు రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక ఆటగాడు తమ సొంత బోర్డుపై న్యాయ పోరాటం చేసి ఊరట పొందడం ఇదే తొలిసారి. యూఏఈ వేదికగా జరుగుతున్న ఐఎల్‌టీ20లో ఆడేందుకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఓసీ) గడువును పెంచాలని కోరుతూ షమ్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై జోహన్నెస్‌బర్గ్ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. షమ్సీ ఈ ఏడాది ఆరంభంలోనే సౌతాఫ్రికా20 ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌తో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు. ఆ తర్వాత ఆయన గల్ఫ్ జెయింట్స్ తరఫున ఐఎల్‌టీ20 ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే ఐఎల్‌టీ20 ఆడేందుకు సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు ఎన్‌ఓసీ జారీ చేసింది. కానీ డిసెంబర్ 19 వరకే ఇచ్చింది. జనవరి 4న జరిగే ఐఎల్‌టీ20 ఫైనల్ వరకు ఆడేందుకు అతనికి అనుమతి నిరాకరించింది. సౌతాఫ్రికా క్రికెట్ బోర్డుతో షంసీ జరపిన చర్చలు సఫలం కాకపోవడంతో అతను హైకోర్టును ఆశ్రయించాడు. అతని పిటిషన్‌ను విచారించిన కోర్టు జనవరి 4 వరకు ఎన్‌ఓసీని పొడిగించడమే కాకుండా.. షమ్సీకి అయిన లీగల్ ఖర్చులను కూడా చెల్లించాలని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డును ఆదేశించింది. ఈ తీర్పుపై షమ్సీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. 'కోర్టు నా పరిస్థితిని అర్థం చేసుకుని ఊరటనిచ్చినందుకు కృతజ్ఞతలు. బోర్డుపై కేసు వేయడం నాకు ఇష్టం లేదు. కానీ నా కెరీర్, కుటుంబ భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తప్పలేదు. ఇది కేవలం డబ్బు కోసం చేస్తున్న పని కాదు. నా వృత్తిపరమైన బాధ్యతలను నెరవేర్చుకోవడం కోసమే. నేను ఇప్పటికీ సౌతాఫ్రికా జట్టుకు ఆడేందుకు సిద్ధంగానే ఉన్నాను.'అని షంసీ తెలిపాడు. షమ్సీ ILT20 ముగిసిన వెంటనే ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో పాల్గొనేందుకు కూడా బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొందాడు.

## రవి సింగ్ రికార్డు ఇన్నింగ్స్

విజయ్ హజారే ట్రోఫీలో సిక్సర్ల సునామీ కొనసాగుతోంది. ఐపీఎల్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని సైతం వెనక్కి నెట్టి రైల్వేస్ వికెట్ కీపర్ బ్యాటర్ రవి సింగ్ కొత్త సిక్సర్ కింగ్‌గా అవతరించాడు. కేవలం మూడు ఇన్నింగ్స్‌ల్లోనే ఏకంగా 19 భారీ సిక్సర్లు బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. లెఫ్ట్ హ్యాండ్ కలిగిన ఈ పవర్‌ఫుల్ బ్యాటర్ తన వినాశకరమైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు పీడకలలా మారాడు. ఈ సీజన్ విజయ్ హజారే ట్రోఫీలో రవి సింగ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు. సర్వీసెస్ జట్టుతో జరిగిన తాజా మ్యాచ్‌లో కేవలం 46 బంతుల్లోనే 88 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా 7 సిక్సర్లు ఉన్నాయి. అంతకుముందు వైభవ్ సూర్యవంశీ 16 సిక్సర్లతో టాప్‌లో ఉండగా, ఇప్పుడు రవి సింగ్ ఆ రికార్డును దాటి 19 సిక్సర్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. కేవలం మూడు ఇన్నింగ్స్‌ల్లోనే 273 పరుగులు చేసిన రవి సింగ్ సగటు 136.5గా ఉండటం విశేషం. అతని స్ట్రైక్ రేట్ 138కి పైగా ఉండటం చూస్తుంటే, వన్డే మ్యాచ్‌ను కూడా టీ20లా మార్చేస్తున్నాడని అర్థమవుతోంది. రవి సింగ్ ఫామ్ చూస్తుంటే ఎవరూ అతడిని ఆపలేకపోతున్నారు. హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో 81 బంతుల్లోనే అజేయమైన 109 పరుగుల సెంచరీతో రైల్వేస్ జట్టును గెలిపించాడు. ఆ తర్వాత బలమైన ఆంధ్రప్రదేశ్ జట్టుపై 70 బంతుల్లో 76 పరుగులు చేసి తన నిలకడను చాటుకున్నాడు. తాజాగా సర్వీసెస్‌పై 46 బంతుల్లోనే 88 పరుగులు బాది తన విధ్వంసకర ఇన్నింగ్స్‌ల పరంపరను కొనసాగించాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లోనూ రవి సింగ్ 50కి పైగా పరుగులు సాధించడం విశేషం. ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు రవి సింగ్ ప్రతిభను గుర్తించి 95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. యూపీ టీ20 లీగ్‌లో కూడా రవి తన పవర్ హిట్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్‌తో పాటు మ్యాచ్‌ను ఫినిష్ చేయగల సత్తా ఉండటంతో ఐపీఎల్ 2026 సీజన్లో అతడు రాజస్థాన్ జట్టులో కీలక ఆటగాడిగా మారే అవకాశం ఉంది. రియాన్ పరాగ్, సంజూ శాంసన్ వంటి ఆటగాళ్లతో కలిసి రవి సింగ్ ఐపీఎల్ గ్రౌండ్లలో సిక్సర్ల వర్షం కురిపిస్తాడని ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. రవి సింగ్ ఇన్నింగ్స్‌లు రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ స్థాయి ఫామ్‌ను కొనసాగిస్తే త్వరలోనే టీమ్ ఇండియా తలుపులు తట్టడం ఖాయం. అద్భుతమైన టైమింగ్, భీకరమైన పవర్ తో బంతిని స్టాండ్స్ లోకి పంపడంలో రవి సింగ్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్ లో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాడు.


## టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్‌శర్మ విధ్వంసం



టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఈ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 60 నిమిషాల వ్యవధిలో ఏకంగా 45 సిక్సర్లు బాది ప్రత్యర్థి బౌలర్లకు ముందస్తు హెచ్చరికలు పంపాడు. విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అభిషేక్ శర్మ.. ఆదివారం ఉదయం జైపూర్ శివార్లలోని క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ శర్మ సిక్సర్ల సునామీ సృష్టించాడు. బౌలర్లపై 'రుద్ర తాండవం' చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ శర్మ హిట్టింగ్‌పైనే దృష్టి సారించాడు. సుమారు గంట పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన అభిషేక్ శర్మ.. ఒక్క బంతిని కూడా డిఫెండ్ చేయలేదు. ఆఫ్-స్పిన్, లెగ్-స్పిన్ అని తేడా లేకుండా బౌలర్లు వేసిన బంతులని స్టాండ్స్‌లోకి పంపాడు. అభిషేక్ శర్మ సిక్సర్ల ధాటికి కనీసం 5 బంతులు మైదానానికి ఆనుకుని ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో పడ్డాయి. ముఖ్యంగా 'ఎక్స్‌ట్రా కవర్' దిశగా అభిషేక్ ఆడిన ఇన్ సైడ్-ఔట్ షాట్లు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. అభిషేక్ పూర్తిగా ఎక్స్‌ట్రా కవర్ మీదుగా సిక్సర్లు బాదడంతో పంజాబ్ హెడ్ కోచ్ సందీప్ శర్మ పంజాబీలో సరదాగా స్పందించాడు. 'ఏంటి అభిషేక్.. ఎక్స్‌ట్రా కవర్ సిక్సర్లతోనే సెంచరీ చేస్తావా?'అని చమత్కరించగా.. అభిషేక్ తనదైన శైలిలో నవ్వుతూ మరో సిక్సర్‌తో బదులిచ్చాడు. ప్రాక్టీస్ మొదలైన 10 నిమిషాలకే అభిషేక్ తన హిట్టింగ్ మొదలుపెట్టాడు. సహచర ఆటగాడు గౌరవ్ చౌదరిని "ఫీల్డింగ్ సెటప్ ఎలా ఉంది?" అని ఒక ఊహాత్మక ప్రశ్న అడిగి, దానికి అనుగుణంగా బంతిని స్టాండ్‌కు తరలించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఈ గంట సేపట్లో ఆయన కేవలం 3 లేదా 4 సార్లు మాత్రమే ఔట్ అయ్యారు. అది కూడా డిఫెన్స్ ఆడటానికి ప్రయత్నించినప్పుడే కావడం గమనార్హం. 25 ఏళ్ల అభిషేక్ శర్మ చూపించిన ఈ విధ్వంసం రాబోయే అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా పవర్ ప్లేలో ఏ రేంజ్‌లో చెలరేగబోతుందో చెప్పడానికి సంకేతం. న్యూజిలాండ్‌తో జరగబోయే అప్‌కమింగ్ టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ ఈ దూకుడు కొనసాగించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# రాజాసాబ్‌పై భారీ అంచనాలు

## రాజాసాబ్ నుంచి మరో ట్రైలర్ విడుదల



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా, ఇటీవల గ్రాండ్‌గా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. 'బాహుబలి', 'సలార్', 'కల్కి' లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాలతో ప్రభాస్ స్టార్‌డమ్ మరో స్థాయికి చేరిన సంగతి తెలిసిందే. అయితే ప్రభాస్‌లోని కామెడీ టైమింగ్‌ను వెండితెరపై చూసి చాలా కాలమే గడిచిపోయింది. చివరిసారిగా 'డార్లింగ్' చిత్రంలో ప్రభాస్ తన ఫన్ యాంగిల్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాడు. దాదాపు 15 ఏళ్ల తర్వాత, మళ్లీ అదే స్థాయిలో కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రభాస్ కనిపించనున్నాడనే టాక్‌తో 'రాజా సాబ్'పై అంచనాలు భారీగా పెరిగాయి. పండగ సీజన్‌లో విడుదల కావడంతో ఈ సినిమా ఓ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జరిగిన ఓ ఆసక్తికర ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న మారుతి కుమార్తె హియా దాసరి, ఈవెంట్‌లో ప్రభాస్‌ను పలకరిస్తున్న వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ప్రభాస్ కూర్చుని ఉండగా వెనుక నుంచి వచ్చిన హియాను ఆయన ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకుని మాట్లాడిన తీరు అభిమానుల మనసులను గెలుచుకుంది. ఈ మధురమైన క్షణాలను హియా స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, 'హీరో గారు? మీరు నిజంగా ఎంతో మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేసింది. దీనిపై దర్శకుడు మారుతి కూడా లవ్ ఎమోజీలతో రియాక్ట్ అయ్యారు. అంతేకాదు, ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ కూడా ఈ పోస్ట్‌పై స్పందించడం విశేషం. 'రాజా సాబ్' చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఫన్, రొమాన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం, ప్రభాస్ అభిమానులకు నిజమైన పండగ కానుక అవుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే? 'డార్లింగ్' తర్వాత ప్రభాస్ కామెడీ మ్యాజిక్‌ను 'రాజా సాబ్' ఎంత స్థాయిలో రిపీట్ చేస్తాడనేది చూడాలి.



## గ్లామర్ డోస్ పెంచేసిన జూ.సమంత

ఆషు రెడ్డి.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో జూనియర్ సమంతగా తనకంటూ ఒక పేరును సొంతం చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ఫోటోలు షేర్ చేసే ఈమె.. తాజాగా మరో ఫోటోషూట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ముఖ్యంగా బ్లేజర్ ను తలపించేలా గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె.. అందులో తన అందాలు చూపిస్తూ బ్లాస్ట్ చేసింది. ముఖ్యంగా అందాలే హైలెట్ గా షేర్ చేసిన ఈ ఫోటోలకు కుర్రకారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి ఈ మధ్యకాలంలో ఎక్కువగా ఇలా గ్లామర్ షో చేస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది ఆషు రెడ్డి. దీనికి తోడు ఇప్పుడు మరొకసారి అందాలు ఆరబోస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ అమ్మడు అందాలతోనే అభిమానులను ఆకట్టుకుంటోంది.ఆషు రెడ్డి తెలుగు నటి మాత్రమే కాదు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా కూడా భారీ పాపులారిటీ అందుకుంది. ముఖ్యంగా బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 తో పాటు బిగ్ బాస్ ఓటీటీ నాన్ స్టాప్ లలో కూడా పాల్గొని మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది.

అందం , ఫ్యాషన్, టాలెంట్ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటూ పలు ఇంటర్వ్యూలు , ఫోటోషూట్లతో పాటు సినిమాలలో కూడా నటిస్తూ మరింత బిజీగా మారిపోయింది.ఇంస్టాగ్రామ్ వేదికగా మిలియన్ల కొద్ది ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈమె ఆ సంఖ్యను మరింత పెంచుకోవడానికి తరచూ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ నిత్యం ట్రెండింగ్ లో నిలుస్తోంది.

## మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం. శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.

## బడ్జెట్ పెరగడంతోనే టిక్కెట్ల రేట్లు పెరుగుదల

### నిర్మాత నాగవంశీ వెల్లడి



సినిమా బడ్జెట్ ఆధారంగానే టికెట్ ధరలు పెంచుతున్నామని ఎవరినీ దోచేయడానికి కాదని నిర్మాత నాగవంశీ చెప్పారు. తాము బతికేదే ఇండస్ట్రీ మీద అని అలాంటప్పుడు టికెట్ ధరలు పెంచి ప్రేక్షకులు థియేటర్‌లకు రాకుండా ఎందుకు చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన టికెట్ ధరల గురించి ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కొన్ని సినిమాలకు టికెట్ ధర రూ.99 నిర్ణయించారు. ఆ చిత్రాలు చిన్నవి కాబట్టి వాటికి ఆ ధర పెట్టినా కూడా బ్జడెట్‌కు సరిపడా ఓపెనింగ్స్ వచ్చేస్తాయి. అలాగే రూ.100కోట్లు, రూ.500కోట్లు ఖర్చుపెట్టి తీస్తున్నప్పుడు దాని ప్రకారం టికెట్ రేట్లు పెంచుతాం. అంత భారీ చిత్రాలకు కూడా రూ.99 ఉంటే సంవత్సరం ఆడితేగానీ రికవరీ అవ్వదు. ఇది సింపుల్ టాపిక్ దాన్ని చాలా పెద్దది చేసి మాట్లాడుతున్నారు. జనాలను దోచేయాలని నిర్మాతలెవరూ అనుకోరు. బ్జడెట్ ఎక్కువ ఉన్నవాటికి మాత్రమే ధరలు పెంచుతున్నామని అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. సినిమా ప్రచారాల గురించి నాగవంశీ మాట్లాడుతూ.. 'సానుభూతి చూపిస్తే హిట్ అవుతుందనే అబద్ధం. అలాంటి జిమిక్కుల వల్ల ఒకటి, రెండు సినిమాలు హిట్ అవుతాయేమో కానీ ప్రతి దానికి అవి పనిచేయవు. ప్రచారంలో మాట్లాడిన మాటలు చూసి వచ్చేలా జనాలు లేరు. కథ బాగుంటే ప్రేక్షకులు ఎలాగైనా చూస్తారు. 'లిటిల్ హార్ట్స్' చిన్న చిత్రమే అయినా పెద్ద విజయం సాధించింది కదా.. ఒక మూవీని తొక్కేస్తున్నారు అనేది కూడా వాస్తవం కాదు. హిట్ చేయాలా లేదా అనేది పూర్తిగా ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది' అని నాగవంశీ చెప్పారు.


## పొట్టి డ్రెస్‌లో నభా అందాలు

ఒకప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస చిత్రాలలో అవకాశాలు అందుకొని.. సడన్గా అవకాశాలు తగ్గిపోయి మళ్లీ ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తున్న హీరోయిన్స్ లో నభా నటేష్ కూడా ఒకరు. ముఖ్యంగా అవకాశాల కోసం ఎదురుచూడడంలో భాగంగానే సోషల్ మీడియా వేదికగా అందాలు వలకబోస్తూ అభిమానులను అటు దర్శక నిర్మాతలను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా బ్లాక్ కలర్ పొట్టి డ్రెస్ ధరించి.. అందాలు ఆరబోస్తూ అభిమానులను అలరించే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. బ్లాక్ కలర్ మినీ టాప్ అండ్ షార్ట్ తో నడుము అందాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇంస్టాగ్రామ్ లో మంట రాజేస్తున్నాయి. మొత్తానికైతే ఈ మధ్యకాలంలో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నభా నటేష్ మరోసారి తన అందాలతో మెస్మరైజ్ చేస్తోంది. ప్రస్తుతం ఈమె ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఫోటోలకు అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా నభాకి అవకాశాలు వస్తాయేమో చూడాలి. నన్ను దోచుకుందువటే అనే సినిమా ద్వారా హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమయ్యింది ఈ ముద్దుగుమ్మ.. సుధీర్ బాబు హీరో గా వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. 2018లో వచ్చిన ఈ సినిమా కంటే ముందే కొన్ని కన్నడ సినిమాలలో కూడా నటించింది. ఇక పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. ఇందులో తన అందంతో నటనతో మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమాలో గ్లామర్ తో ఆకట్టుకోవడంతో ఆ తర్వాత కొన్ని సినిమాలలో అవకాశాలు లభించాయి. అలా డిస్కో రాజా, అదుగో, అల్లుడు అదుర్స్, సోలో బ్రతుకే సో బెటర్, మాస్ట్రో ఇలా తదితర సినిమాలలో నటించి అభినయంతో మంచి మార్కులు వేయించుకుంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

## ఎస్ఐ ప్రతాప్‌ను కలిసినశ్రీనివాసులు రెడ్డి



**నేటి సాక్షి, అన్నమయ్య.:** స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్ ను టీడీపీ కి చెందిన వేపూరి కోట గ్రామ ఎంపీటీసీ మార్క్రిరి శ్రీనివాసులు రెడ్డి ఆయనతో పాటు టీడీపీ నాయకులు వేపూరికోట గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్ కుమార్, మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి.రమణ, కే. రమేష్ లు ఏకమై సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి దుశ్శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతాప్ వీరికి ముఖ్య సూచనలిస్తూ గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న అక్కడ మద్యం అమ్ముతున్న మాకు సమాచారం అందించాలని అలాగే గ్రామాల్లోని చెరువుల్లో, కుంటల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మా దృష్టికి తీసుకురావాలని సూచనలు ఇచఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించారు. కరీంనగర్‌లోని డీసీసీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని, సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా కృషిచేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట,:**నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలోని ప్రభుత్వ కస్తూర్బా గురుకుల పాఠశాలలో సోమవారం నాడు మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక దుస్తులను నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పసుపుల గ్రామ సర్పంచ్ నర్మదా రవికుమార్ గౌడ్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు ఎల్.రాములు, నాగరాజు, బొంత మొగులయ్య,గోవర్ధన్, టైసన్ రాఘవేంద్ర,మంగలి రఘు, పసుపుల కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి కస్తూర్బా పాఠశాల పేరును నిలబెట్టాలన్నారు.

## సీఎం పవన్ కొండగట్టు రాక



**మంచిర్యాల జిల్లా:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనవరి 3న జగిత్యాల జిల్లాలోని కొండగట్టుకు రానున్నారు. అక్కడి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో టీటీడీ రూ.35.19 కోట్లతో నిర్మించనున్న ధర్మశాల నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. ఇందుకోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల వసతికోసం 100 గదులతో భారీసత్రాన్ని నిర్మించనున్నారు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన నాయకులు కార్యకర్తలు తరుపున ఘన స్వాగతం పలకనున్నారు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అభిమానులు పాల్గొనాలని జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర యువజన విభాగం ఆర్గనైజేజింగ్ సెక్రటరీ సిద్దు పిలుపు నిచ్చారు

## వార్డు సభ్యులకు ఘన సన్మానం





**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సోమవారం నాడు మరికల్ లో ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా విజయం సాధించిన వార్డు సభ్యులకు మరికల్ వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు గొల్ల రాజేష్ ఆధ్వర్యం లో శాలువలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య,హరీష్ కుమార్, వార్డు సభ్యులు నాయకులు, బొంత మొగులయ్య గోవర్ధన్, రామకృష్ణారెడ్డి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ ఇకలేరు

- ఆయన మరణం ముస్లిం ఆధ్యాత్మిక సేవా రంగానికి తీరని లోటు
- సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి

**నేటి సాక్షి, అన్నమయ్య ప్రతినిధి (శర్మ):** నెల్లూరుకు చెందిన ప్రముఖ ఇస్లాం ప్రబోధకుడు, ముస్లిం ఆధ్యాత్మికవేత్త హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ ఖాసిమీ రషాది (రహిమహుల్లాహ్) మరణంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ సీఎం, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ముస్లిం ఆధ్యాత్మిక సేవా రంగానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ నెల్లూరులో తుది శ్వాస విడిచారు. ఆయన ఒక ప్రముఖ ఇస్లామీయ పండితుడు, ఇస్లామీయ న్యాయ నిపుణుడు (ఫకీహ్)గా విశేష గుర్తింపు పొందారు. 60 ఏళ్లకు పైగా ఇస్లామీయ విద్య, ఖుర్ఆన్ హదీస్ బోధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన, స్థానిక జామియా నూరుల్ హుదా మదర్సాలో అనేక సంవత్సరాలు సేవలందించారు. 50 ఏళ్లుగా రాష్ట్ర తబ్లీక్ జమాత్ అధ్యక్షుడిగా సేవలందించిన మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్, 2008 నుంచి రాష్ట్ర జమియత్ ఉలామాకు గౌరవ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. నెల్లూరులో సుమారు 50 ఏళ్ల క్రితం జామియా నూరుల్ హుదా అరబిక్ కాలేజీ స్థాపనలో కీలక పాత్ర పోషించిన ఆయన, అప్పటి నుంచి దాని వ్యవస్థాపక అధ్యాపకుడిగా కొనసాగారు. జీవితమంతా ఇస్లాం మత ప్రబోధనకే అంకితం చేసిన మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్, నెల్లూరు జిల్లాలో తొలి ముఫ్తీగా ప్రత్యేక గుర్తింపు పొందారని చంద్రబాబు, జగన్ తెలిపారు. ఆయన మరణం ఇస్లాం మతానికి, వేలాది విద్యార్థులకు తీరని లోటని సంతాప సందేశంలో పేర్కొన్నారు. మౌలానా అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతిపై మంత్రి నారా లోకేశ్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. తన జీవితాన్ని పూర్తిగా అల్లాహ్ దీన్ సేవకు అంకితం చేసిన ఈ ధార్మిక ప్రబోధకునికి స్వర్గప్రాప్తి కలగాలని ప్రార్థిస్తున్నానని ఎక్స్



వేదికగా పేర్కొన్నారు.

# పెద్దిరెడ్డి కుటుంబమంతా ఒకటైన శుభవేళ



- కోటి మాలై అయ్యప్ప స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పడిమెట్ల పూజలు
- పూజా కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సదుం మండల కేంద్రం యర్రాతివారిపల్లిలో వెలసిన కోటి మాలై శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో పడిమెట్ల శాస్త్రోక్త పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవంతో కన్నుల పండువగా సాగింది. ఈ పుణ్య కార్యక్రమానికి పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు అంతా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యితో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం 18 పడిమెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్దెనిమిది మెట్లను పూలు, పండ్లతో అలంకరించి దీపాలు వెలిగించి శ్రద్ధగా పూజలు చేయడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఘట్టంగా నిలిచింది. ఆలయ వ్యవస్థాపకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి సతీసమేతంగా వివిధ పుష్పాలు, పండ్లు తలపై ధరించి స్వామివారికి సమర్పించారు. అయ్యప్ప నామస్మరణలు, శరణు ఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు భక్తి గీతాలు ఆలపిస్తూ కోలాటాలు, అయ్యప్ప స్వామి నృత్యాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు ఊరేగింపుగా స్వామివారిని ఆలయం చుట్టూ తీసుకెళ్లగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి కుటుంబం దూర ప్రాంతాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తి, సేవాభావాన్ని చాటుకుంది. ఈ కార్యక్రమం పెద్దిరెడ్డి కుటుంబ ఐక్యతకు, అయ్యప్ప స్వామి భక్తుల సమైక్యతకు ప్రతీకగా నిలిచిందని భక్తులు కొనియాడారు.

## పీసీసీ కన్వీనర్‌గా


# శ్రీధర్ నియామకం



- కరీంనగర్‌కు దక్కిన కీలక బాధ్యత

**నేటి సాక్షి, కరీంనగర్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది కూడలి శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ హైదరాబాద్‌లో శ్రీధర్‌కు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్‌కు, లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్‌కు, మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయపరమైన సలహాలు, సహకారం అందించడమే కాకుండా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లీగల్ సెల్‌ను మరింత చురుకుగా పనిచేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. శ్రీధర్ నియామకంపై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, న్యాయవాద వర్గాలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌కు చెందిన వ్యక్తికి రాష్ట్ర స్థాయి బాధ్యత లభించడం జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# రాయచోటి ప్రజల ఆత్మఘోష ర్యాలీకి పిలుపు..




- ఈ శాంతియుత ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనండి..
- రాయచోటి హక్కుల కోసం తమ గళం వినిపించండి.. గడికోట శ్రీకాంత్ రెడ్డి

**నేటి సాక్షి, అన్నమయ్య, :**
రాయచోటి ప్రజల ఆత్మఘోష ర్యాలీకి గడికోట శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఈ నెల 31వ తేదీ బుధవారం నాడు శాంతియుత ప్రజా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేస్తున్నామని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. స్థలం రాయచోటి ఎస్.ఎన్. కాలనీ-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయమని ఉదయం 9:00 గంటలకు ఆత్మఘోష ర్యాలీ ప్రారంభం కాబోతుందని సోమవారం ఆయన మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలనే న్యాయమైన, ప్రజాస్వామ్య డిమాండ్‌తో నిర్వహించనున్న ఈ "అన్నమయ్య జిల్లా ప్రజల ఆత్మఘోష ర్యాలీ" నేడు చారిత్రాత్మక అవసరంగా మారిందని కూటమి ప్రభుత్వ వైఖరితో రాయచోటికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టాలంటే, ప్రజలంతా ఏకతాటిపై నిలబడి తమ గళాన్ని గట్టిగా వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగాలనే ప్రజల ఆకాంక్షను బలంగా వ్యక్తపరుస్తూ, రాయచోటి ప్రజల ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కాపాడే దిశగా ఈ ర్యాలీ నిర్వహించనున్నామని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి పల్లె నుంచి ప్రతి పౌరుడు పెద్ద ఎత్తున పాల్గొని, తమ ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ శాంతియుత ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని, రాయచోటి హక్కుల కోసం, అన్నమయ్య జిల్లా గౌరవం కోసం తమ గళాన్ని వినిపించాలని మనవి చేస్తున్నట్టు గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు..

నేటి సాక్షి
కరీంనగర్ | మంగళవారం 30 డిసెంబర్ 2025

# ఆలయం ఎదుట వెలసిన పోస్టర్

- ఆసక్తికర సందేశం
- యాదృచ్ఛికమా? ఉద్దేశపూర్వకమా? అనే చర్చ

**నేటి సాక్షి, అన్నమయ్య(శర్మ):** మహిళల దుస్తులపై సినీ నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్న నేపథ్యంలో, తాజాగా మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఈ వివాదానికి కౌంటర్‌గా భావించబడుతున్న ఓ పోస్టర్ ఆలయ పరిసరాల్లో వెలసి, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ పోస్టర్‌లో మహిళల సంప్రదాయ దుస్తులను ప్రదర్శిస్తూ, భక్తులకు సూచనల రూపంలో సందేశం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది ముఖ్యంగా వివాదం నడుస్తున్న సమయంలోనే ఈ పోస్టర్ వెలుగులోకి రావడంతో ఇది యాదృచ్ఛికమా? లేక ఉద్దేశపూర్వకంగా పెట్టిన సందేశమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోస్టర్‌లో "భక్తులకు మనవి. దేవాలయానికి వచ్చే భక్తులు నుదుట కుంకుమ ధరించి, సంప్రదాయ దుస్తులతో రావలెను. మహిళలు గాజులు లేకుండా, జుట్టు విరబోసుకుని రాకూడదు. హిందూ సంప్రదాయాన్ని పాటిస్తూ జడలు వేసుకుని రావాలని మనవి" అంటూ పేర్కొన్నారు. చివరగా ఇది దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జారీ చేసిన సూచనగా పేర్కొన్నారు. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారి తీసింది. కొందరు నెటిజన్లు గుడులు మన సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్రాలని వ్యాఖ్యానించగా, మరికొందరు వ్యక్తిగత స్వేచ్ఛలపై ఇలాంటి నియమాలు చర్చనీయాంశమవుతాయని అభిప్రాయపడ్డారు. హిందూ సంఘాల పెద్దలు మాత్రం ఆలయాల్లో సంప్రదాయ నియమాలు పాటిస్తేనే సంస్కృతి పరిరక్షణ సాధ్యమని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా, ఆలయం ముందు వెలసిన ఈ పోస్టర్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చకు కేంద్రబిందువుగా మారింది.




# ఇది వింటే ఇక ఏపీలో పీపీపీ లేదు..

- ఓన్లీ డుమ్ డూమ్ 'డుమ్మా'నే..!
- ఈ ప్రక్రియను అడ్డుకోవడానికి సామ దాన భేద దండోపాయాలన్నింటినీ వాడేస్తున్న - వైయస్ జగన్
- టెండర్లు రాకపోవడానికి జగన్ భయమే కారణమనే ప్రచారం ఓ వర్గం మీడియా విస్తృతంగా ప్రచారం..



**నేటి సాక్షి, అన్నమయ్య.:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు పీపీపీ చుట్టునే తిరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరు చెప్పి ప్రైవేటైజేషన్ చేయడం కూటమి ప్రభుత్వానికి ప్రిస్టేజ్ ఇష్యూగా మారింది. మరోవైపు ఈ ప్రక్రియను అడ్డుకోవడానికి వైఎస్ జగన్ సామ దాన భేద దండోపాయాల న్నీ వాడేస్తున్నారు. ఈ క్రమంలో తెరపైకి "సిట్" ప్రస్తావన తేవడంతో విషయం మరింత చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా పలు ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే కోటి మందికిపైగా ప్రజానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై పీపీపీ అస్త్రాన్ని బలంగా వ్యతిరేకించినా ప్రభుత్వం వెనక్కి తగ్గదా. ప్రభుత్వ సంగతి పక్కనపెడితే జగన్ వ్యాఖ్యలకో ఏమో కానీ తొలి విడతలో నాలుగు కాలేజీలకు టెండర్లు పిలవగా ఒక్క సంస్థా రాకపోవడంపై అయినా కూటమి ప్రభుత్వం పునరాలోచించడం లేదా. పోనీ జగన్ బెదిరింపులు, హెచ్చరికల వల్లే పీపీపీలకు ఏ సంస్థా ముందూ రావడం లేదని అనుకుంటే మరి తాజాగా జగన్ ఏకంగా "సిట్" ప్రస్థావన తెచ్చారు. ఈ సమయంలో కూటమికి ఇంకా ఆశలు ఉన్నాయని అనుకోవాలా. జగన్ జైలు హెచ్చరికలో, సిట్ బెదిరింపు నేపథ్యంలో ఇక ఏపీలో పీపీపీ ఉండదు. ఈ విషయంపై ప్రభుత్వం ఎవరినైనా సంప్రదిస్తే వారు డుమ్మా కొట్టడమే మిగిలిందా అనే చర్చలో నిజం లేదా. ఆంధ్రప్రదేశ్ లో తమ హయాంలో తీసుకొచ్చిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరు చెప్పి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి, పేదలకు ఉచిత వైద్యం అందకుండా చేయడాన్ని అడ్డుకోనే విషయంలో వైసీపీ దూకుడు ప్రదర్శిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ఎంత వరకూ వెల్లడానికైనా సిద్ధం అన్నట్లుగా జగన్ దూకుడు ఉందని అంటున్నారు. ఇందుకు ఏమాత్రం తగ్గకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పది మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తామని కూటమి సర్కార్ స్పష్టం చేస్తోంది. దీంతో ఏపీ రాజకీయ మరింత రసవత్తరంగా మారింది. ఈ సమయంలో ఈ ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి మందికి పైగా ప్రజలు సంతకాలు చేసి, తమ అభిప్రాయాన్ని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. దీంతో జగన్ నుంచి స్ట్రాంగ్ హెచ్చరికలు వచ్చాయి. తాము అధికారలోకి రాగానే పీపీపీలో దక్కించుకున్న కాలేజీలను తిరిగి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న కూటమి సర్కార్ ప్రయత్నానికి ఆదిలోనే అడ్డు తగిలింది. ఇందులో భాగంగా ఆదోని, మార్కాపురం, పులివెందుల, మదనపల్లె మెడికల్ కళాశాలలకు పీపీపీ విధానంలో టెండర్లు ఆహ్వానించగా ఒక్క సంస్థ కూడా బిడ్ వేయడానికి ముందుకు రాలేదు. దీంతో టెండర్లు రాకపోవడానికి జగన్ భయమే కారణమనే ప్రచారం ఓ వర్గం మీడియా విస్తృతంగా చేస్తోంది. ఈ నేపథ్యంలో అది చాలదన్నట్లుగా మరో షాకింగ్ అప్ డేట్ వైసీపీ నుంచి వచ్చింది. ఈ విషయంలో తగ్గేదేలే అని చెప్పకనే చెప్పింది. ఇందులో భాగంగా జగన్ పెట్టిన భయానికి మాజీ మంత్రి పేర్ని నాని మరింత జత చేశారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన 2029లో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై "సిట్" వేస్తామని హెచ్చరించారు. దీంతో ఇక పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశం అటకెక్కినట్లే అనే కామెంట్లు వినిపిస్తున్నాయి..

# జోగి రాజీవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన హర్షవర్ధన్ రెడ్డి

- ములకలచెరువు కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ బ్రదర్స్ జోగి రామును అరెస్టు చేయడం బాధాకరం..
- అతి త్వరలోనే మాజీ మంత్రి జోగి రమేష్ బ్రదర్స్ జోగి రాములు కడిగిన ముత్యంలా బయతొస్తారని ధీమా.. జోగి రాజీవ్



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా,** మదనపల్లి పట్టణంలోని స్థానిక కోర్టు వద్దకు మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ విచ్చేశారు. విషయం తెలుసుకున్న యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి తో పాటుగా వైసీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి తో పాటుగా సర్పంచ్ శరత్ రెడ్డి, వెంకటరమణ దీపక్ అమీన్, కౌశిక్ రాజు, బాలు, సోము, నగేష్ తదితరులు కోర్టు ప్రాంగణం వద్దకు వెళ్లి రాజీవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువలు కప్పి పూల బొకే అందించి కొద్ది సేపు ముచ్చటించారు. అనంతరం జోగి రాజీవ్ ను మదనపల్లి యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించి మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోగ్య స్థితిగతిపై అడిగి విచారించారు. వారి మధ్య పలు సంభాషణలు నడిచాయి. మాజీ మంత్రి జోగి రమేష్ బెయిల్ విషయం గురించి పలువురు పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి భరోసా కల్పిస్తూ మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా యువత అండగా నిలుస్తుందని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని బాసటగా మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జోగి రాజీవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుట్ర పన్ని, కుట్ర పూరితంగా ములకలచెరువు కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ బ్రదర్స్ జోగి రామును అరెస్టు చేయడం జరిగిందని ములకలచెరువులో తయారైన నకిలీ మద్యం కు ఏమి సంబంధమని మా నాన్న జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలోనే మాజీ మంత్రి జోగి రమేష్ బ్రదర్స్ జోగి రాములు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ బుక్ లో అన్ని అంశాలు పొందుపరిచాయ ని వైసీపీ వాళ్లను ఎవరైతే ఏడిపించారో వారందరి పని పడతామని ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదని జోగి రాజీవ్ పేర్కొన్నారు..

## సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఘటన సోమవారం ఉదయం కలకలం రేపింది. సైబర్ క్రైమ్ కేసులో రిమాండ్‌లో ఉన్న నిర్మల్ జిల్లా వాసి కొత్వల్ కృష్ణ (43)కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.జైల్లో ఉన్న సమయంలో ఈ రోజు ఉదయం సుమారు 8గంటల సమయంలో కృష్ణకు తీవ్ర గుండెనొప్పి రావడంతో అప్రమత్తమైన జైలు సిబ్బంది వెంటనే అతడిని జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో కొద్దిసేపటిలోనే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని విషాదంలో మునిగిపోయారు. ఘటనపై జైలు అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## విష్ణు గౌడ్‌ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి:** కమ్మేట గ్రామఉప సర్పంచ్‌గా ఎన్నికైన విష్ణు గౌడ్‌ను చేవెళ్ల మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు. కమ్మెట గ్రామానికి అన్ని విధాల అభివృద్ధి చేయడానికి చేవెళ్ల మండల నాయకులు ఎప్పుడు ఏ సమయంలోనైనా కమ్మెట గ్రామస్తులకు మా నుండి అన్ని విధాల సాయం ఉంటుందని చెప్పారు అనంతరం.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చన్వల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు లియాకత్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మండల నాయకులకు కమ్మెట. ఉపసర్పంచ్ విష్ణు గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు

## డబుల్ బెడ్రూం లబ్దిదారులకు గడువు పొడిగించాలి

**జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన భారత్ సురక్షసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు**



**నేటి సాక్షి, జగిత్యాల టౌన్:** ఈ రోజు ప్రజవనిలో జిల్లా కలెక్టర్‌కి భరత్ సురక్ష సమితి నాయకులూ వినతిపత్రం సమర్పించారు. నాయకులూ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు డిసెంబర్ 31 చివరి తేదిగా కాకుండా ఫిబ్రవరి నెలాఖరు వరకు గడువు పొడిగించాలని,డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ, ఇంకా కొన్ని మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి రాకపోవడంతో పలువురు లబ్దిదారులు గృహప్రవేశం చేయలేకపోతున్నారని, ఇల్లు ప్రతి కుటుంబానికి కల అని, శుభదినాన్ని చూసుకొని స్తోమతకు అనుగుణంగా గృహప్రవేశం చేయాలనే ఆకాంక్ష లబ్దిదారుల్లో ఉందని తెలిపారు. ప్రస్తుతం శుభకార్యాలకు అనుకూలమైన రోజులు లేకపోవడంతో ఫిబ్రవరి వరకు అవకాశం కల్పించాలని కోరారు. ఫిబ్రవరి నెల వరకు గడువు ఇస్తే, కరెంటు మీటర్లు ఏర్పాటు

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నేడు సాక్షి గన్నేరువరం,:** గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి అనిల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపోల్ నవీన్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి కాసింపేట చొక్కారావు పల్లి గ్రామ సర్పంచులు కర్ణ చంద్రయ్య అరకాంతం గోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైసంపల్లి తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్ల చంద్రారెడ్డి ఉప సర్పంచ్ ఐలయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి దేశ రాజ అనిల్ సర్పంచ్ రాజయ్య మాజీ ఉపసర్పంచ్ బూర వెంకటేశ్వర్ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ ముసుకు తిరుపతిరెడ్డి పాకాల పరశురాం రాజేందర్ కయ్యం సంపత్ నరేష్ నందికొండ శేఖర్ రెడ్డి చంద్రారెడ్డి రాపోలు హరీష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానికంగా రేషన్ షాపు కల్పించండి.

**దూర భారంతో ఇబ్బందులు పడుతున్నాం.**

**విలేజ్ నెంబర్ 10 దుర్గానగర్ గ్రామస్థుల ఆవేదన.**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** కాగజ్ నగర్ మండలం దుర్గానగర్ విలేజ్ నంబర్ 10లో రేషన్ దుకాణం లేక నానా అవస్థలు పడుతున్నామని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో సుమారు 400 వందల కుటుంబాలు నివాసిస్తున్నాయని తమకు స్థానికంగా రేషన్ దుకానము లేకపోవడంతో ప్రతి నెల రేషన్ సరుకులు సాకాల ంలో పొందలేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు.గ్రామంలో చాలా మంది వృద్ధ ులు ఉన్నారని ప్రతి నెల రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రక్క గ్రామమైన విలేజ్ నంబరు 5 లేదా 9 గ్రామాల్లో ఉన్న రేషన్ దుకాణాలకు సుమారు 3 నుంచి 4 కిలో మీటర్ల మెరా కాలి నడకన వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు.కనీసం తమ సమస్యను చెప్పుకునేందుకు అధికారుల వద్దకు కూడా వెళ్లలేని పరిస్థితుల్లో గ్రామంలో అనేక మంది వృద్ధ లబ్ధిదారులము ఉన్నామని స్థానిక ఎం.ఎల్.ఏ మరియు జిల్లా కలెక్టర్, పౌర సరఫరా అధికారులు దయతలచి తమ గ్రామంలోనే ప్రతి నెల రేషన్ సరుకులు పొందేలా చౌకధరల దుకాణాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారు.

## మేడిపల్లి రోడ్లను మరమ్మత్తులు చేస్తున్న సర్పంచి



**రంగారెడ్డి జిల్లా నేటి సాక్షి:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామం లో సర్పంచిగా ఎన్నికైన 15 రోజుల్లోనే గ్రామంలోకి వెళ్లే రోడ్డులను మరమ్మత్తుల కోసం అధికారులను సంప్రదించి ప్రారంభించనున్న సర్పంచ్ ప్రొద్దుటూరు గేటు నుండి మేడిపల్లి వరకు ఉన్న రోడ్డు గుంతలుగా మారడంతో ప్రయాణికులకు రాకపోకలు చాలా ఇబ్బందిగా మారాయి. ఈరోజు రోడ్డు నిర్మాణానికి కావలసిన సర్వే చేయించారు మేడిపల్లి గ్రామ సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ ఉపసర్పంచ్ జొన్నాడ ప్రభాకర్,కావలి నవీన్ ,మొగలిగిద్ద మహేష్ , బట్టు శ్రీశైలం, తలారి రామచందర్,కుమ్మరి శేఖర్,కొత్తపల్లి బాలరాజ్,గ్రా. రమేష్ ,గోడల రాఘవేందర్, చీమల మధుకర్, మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది...

## న్యూ ఇయర్ వేడుకలలో హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు



**గన్నేరువరం ఎస్సై జి. నరేందర్ రెడ్డి:** గన్నేరువరం ఎస్సై జి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ట్రిపుల్ రాష్ రాంగ్ రూట్ డ్రైవింగ్ దాడులు బెదిరింపులకు పాల్పడడం రోడ్లపై వెళ్లే వారిని ఇబ్బంది చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నియర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం మండల ప్రజలకు ఎస్సై జి నరేందర్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీడీవో ఎమ్మార్వోలను సన్మానం



**రంగారెడ్డి జిల్లా నేటి సాక్షి:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ ఉపసర్పంచ్ జొన్నాడ ప్రభాకర్ గ్రామ వార్డు మెంబర్లు మండలంలో ఎంపీడీవోను ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసినారు వారికి శాలువాతో సన్మానించారు సన్మానించినందుకు వారు మేడిపల్లి గ్రామస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని వారు చెప్పారు అందుకు సర్పంచి వాడు మెంబర్లు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# స్విమ్స్ ఆధ్వర్యంలో టిఎంవి కండ్రిగ

- సొరకాయలపాలెంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌లి
- వైద్యాధికారులు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ టి.ఛత్రప్రకాష్ రెడ్డిలి



**నేటి సాక్షి తిరుపతి:** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి మండలంలోని టిఎంవి కండ్రిగ గ్రామంలో, రామచంద్రాపురం మండలంలోని సొరకాయలపాళెం గ్రామంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు ఎంపేడు పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సుధీర్ కుమార్, కమ్మపల్లి పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ టి.ఛత్రప్రకాష్ రెడ్డి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సయ్యద్ జుబేర్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, ఎంపిహెచ్ఈఓ రమేష్, సూపర్వైజర్ సుబ్రమణ్యం, ఎంఎల్ హెచ్ పి వి.అనూరాధ, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిటీ నియామకాలు నిర్మాణాత్మకంగా జరగాలి..

- కమిటీల నియామకాలన్నీ పక్కాగా జరిగితే ఏ ఎన్నికలు జరిగినా గెలుపు
- సులభతరమవుతుందని సజ్జల వ్యాఖ్యలు..




**నేటి సాక్షి, అన్నమయ్య.:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ కమిటీల నియామకంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టిపెట్టాలని పార్టీ నాయకులంతా ఫోకస్‌తో పనిచేయాలని పార్టీ క్యాడర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటివారం కల్లా కమిటీల నియామకాలు పూర్తవ్వాలని డేటా ప్రొఫైలింగ్ పక్కగా జరగాలని కమిటీల నియామకంపై పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ టీమ్ అందుబాటులోకి వచ్చిందని కమిటీల నియామకం కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ లా ముందుకు తీసుకెళ్ళాలని వైయస్ఆర్‌సీపీ కమిటీల నిర్మాణంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టిపెట్టాలని ఇది ఒక స్పెషల్ డ్రైవ్ లా ముందుకు తీసుకెళ్ళాలని అందరూ ఫోకస్‌తో పనిచేయాలని పార్టీ కార్యక్రమాలతో పాటు కమిటీల నిర్మాణమనేది కూడా అత్యంత ప్రాధాన్యమైందని ఇదివరకే పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా సజ్జల అన్నారు. కమిటీలలో నియామకాలు నిర్మాణాత్మకంగా జరగాలని అధినేత జగన్ ఆదేశించారని ఫిబ్రవరి మొదటి వారంకల్లా కమిటీలన్నీ నియామకాలు పూర్తి అవ్వాలని విలేజ్, వార్డు కమిటీలు త్వరగా పూర్తిచేయాలని డేటా అంతా ఎలాంటి తప్పులు లేకుండా సరిగా ఉండాలని డేటా ప్రొఫైలింగ్ సరిగా ఉంటే మనకు భవిష్యత్ లో అనేక ఉపయోగాలు ఉంటాయని పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం జరుగుతుందని దాదాపు 15 లక్షల మంది వైయస్ఆర్‌సీపీ సైన్యానికి కేంద్ర కార్యాలయం నుంచి సమాచారం నేరుగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ఇదంతా కూడా ఆర్గనైజ్డ్ సోల్జర్స్ ను సిద్ధం చేసే కార్యక్రమంలో భాగమేనని ఇప్పటికే ప్రతి నియోజకవర్గం నుంచి డిజిటల్ మేనేజర్లు కూడా అందుబాటులో ఉన్నారని కమిటీల నియామకంపై నాయకులకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇప్పటికే ఇస్తున్నామని ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సైంటిఫిక్‌గా కమిటీల నియామకాలు పూర్తి అయ్యాయని కడప పార్లమెంట్ వేమూరు, పుంగనూరు, మడకశిర ఇలా కొన్ని నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా మైక్రో లెవల్ లో కూడా అన్ని కమిటీలు పూర్తయ్యాయని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పుకొచ్చారు. కమిటీల నియామకంపై పార్టీ సీనియర్ నాయకులు కొందరితో టాస్క్ ఫోర్స్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేశామని వారంతా కూడా అవసరమైన సమావేశాలు నిర్వహించుకొని ఇది ఒక డ్రైవ్ లాగా చేయాలని నిర్దేశించామని కమిటీల నియామకాలన్నీ పక్కాగా జరిగితే ఏ ఎన్నికలు జరిగినా గెలుపు సులభతరమవుతుందని సజ్జల అన్నారు. పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు పక్కగా ఉంటే పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా విజయవంతం చేయవచ్చని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు..

# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు
- ఓసి ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి పిలుపు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జనవరి 11నవరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభ ఏర్పాట్లపై సోమవారం జగిత్యాల లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశం లో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, చీటి శిరీష రావు, ఐకాస నాయకులు అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల శ్రీనివాస్, పుల్లూరి సత్యనారాయణ, సిరిసిల్ల రాజేందర్ శర్మ, చీటి శ్రీనివాస్ రావు లు మాట్లాడారు.

**జాతీయ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ**

ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్లూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం జనవరి 11న సాయంత్రం 3 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి "ఓసిల సింహగర్జన" భారీ బహిరంగ సభకు ఓసి లంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సింహగర్జన బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఐకాస నాయకులు ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు మోతే ఉమాపతి శర్మ, వెంకటేశ్వర్ రావు,దేవరశెట్టి జనార్దన్, బద్దం నారాయణ రెడ్డి, మందల గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,నాగిశెట్టి అపర్ణ, అయిల్నేని స్వప్న, పురుషోత్తం రావు, సందీప్‌రావు, సిరిసిల్ల వేణుగోపాల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నీళ్లు పెట్టుకున్న మంత్రి

- రాయచోటి జిల్లా మార్పుండదని అదే జరిగితే రాజీనామా చేస్తానని గతంలో ప్రకటన..
- జిల్లాగా రాయచోటి మార్పుతో మీడియా సాక్షిగా దొబ్బుకొస్తున్న కన్నీరు తుడుచుకుంటూ వెన్ను తిరిగిన మండిపల్లి..





**నేటి సాక్షి, అన్నమయ్య:** మదనపల్లె కేంద్రంగానే అన్నమయ్య జిల్లా కొనసాగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశానంతరం మంత్రి మండిపల్లి కన్నీళ్లు తుడుచుకుంటూ బయటకొచ్చారు. ఆయన రాకను పసిగట్టిన మీడియా ఆయన వైపు పరుగులెట్టింది. ఆయన మీడియాతో మాట్లాడకుండా నిశ్శబ్దంగా కారులో వెళ్లిపోయారు. రాయచోటి జిల్లా కేంద్రంలో మార్పు జరగదని, అలాంటి నిర్ణయం తీసుకుంటే రాజీనామా చేస్తానని గతంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. తాజా నిర్ణయంతో జిల్లాలో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది. ఆయన ఏ నిర్ణయం తీసుకోబోతారన్నది వేచి చూడాలి. ఇక పోతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పాలనా సౌలభ్యం, ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసే ఉద్దేశంతో కీలకమైన నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్తగా 3 జిల్లాల ఏర్పాటుకు అలాగే కొన్ని నియోజకవర్గాల మార్పులకు సోమవారం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాయలసీమ ప్రాంతంలో కీలకమైన మదనపల్లెను కేంద్రంగా చేసుకుని కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ప్రకటించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం కోసం రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు ఆమోదం లభించింది. జిల్లాల భౌగోళిక సరిహద్దులు, పరిపాలనా సౌలభ్యం కోసం కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకొంది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి నియోజకవర్గాన్ని కొత్తగా ఏర్పడనున్న మదనపల్లె జిల్లాలోకి మారుస్తున్నారు. గతంలో అన్నమయ్య జిల్లాలో భాగంగా ఉన్న రాజంపేట నియోజకవర్గాన్ని తిరిగి కడప (వైఎస్ఆర్) జిల్లాలో విలీనం చేసే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అన్నమయ్య జిల్లా పరిధిలోని రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి జిల్లాకు మారుస్తున్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికకు 42 వినతులు.




నేటిసాక్షి తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 15 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ ను కోరారు. లక్ష్మీపురం కూడలిని ప్రారంభించాలని, చెత్త వేయకుండా గేట్ ఏర్పాటు చేయాలని, సచివాలయం రోడ్డు అక్రమణలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు ఫోన్ ద్వారా కోరారు. కాగా రవీంద్ర నగర్ రెండవ క్రాసులో పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేయాలని, సుబ్బారెడ్డి నగర్ నందు కాలువలు సరిగా లేక మురుగునీరు ఇండ్లలోకి వస్తున్నాయని, హౌసింగ్ బోర్డు కాలనిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, సంజీవనగర్ లోని పెద్ద కాలువవద్ద గ్రిల్స్ లేక ప్రమాధకరంగా ఉందని, స్కావేంజర్స్ కాలనీ వద్ద ఉన్న చికెన్ షాప్ వ్యర్థాలు కాలువలో వేయడం వలన ఇబ్బందిగా ఉందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద అనదికారికంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు అపాలని, సంజయ్ గాంధీ కాలనిలో అనదికారికంగా నాలుగు అంతస్థుల భవనం నిర్మిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, ప్రకాశం మునిసిపల్ పార్క్ పరిసరాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, సప్తగిరి నగర్ శివశక్తి కళ్యాణ మండపం వద్ద, రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్ లో తెలుగుగంగ లైన్ వేశారు కనెక్షన్ ఇవ్వలేదని, సుందరయ్య నగర్ లో గుంతలు పూడ్చి రోడ్లు వేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు.

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.

**నేటి సాక్షి వికారాబాద్:** గాలిపటాలు ఎగురావేయడానికి చైనిస్ మాంజా ను ఉపయోగించవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, తెలిపారు. చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయించడం, నిల్వ చేయడం, వాడటంపై ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణానికి, పక్షులకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దారం గాలిపటాలు ఎగురవేసే సమయంలో మెడకు లేదా శరీర భాగాలకు తగిలితే తీవ్రమైన గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని ఎస్పీగుర్తు చేశారు. జిల్లాలోని ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ఎక్కడైనా నిషేధిత చైనీస్ మాంజా కనిపిస్తే వెంటనే వాటిని సీజ్ చేయడమే కాకుండా సంబంధిత విక్రేతలపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఆమె వ్యాపారులకు సూచించారు. పర్యావరణ హితమైన, సురక్షితమైన నూలు (కాటన్) దారాలను మాత్రమే విక్రయించాలని కొనుగోలు చేయాలని ఎస్పీ కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపట్ల ఇట్టి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఎవరైనా రహస్యంగా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.



# భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ సమావేశం



- కోరుట్ల, కథలాపూర్ మండలాల ఫిజిక్స్ టీచర్లకు ప్రత్యేక కార్యక్రమం

**నేటి సాక్షి - కోరుట్ల:** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా మండల స్థాయి భౌతిక శాస్త్ర స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. కోరుట్ల, కథలాపూర్ మండలాలకు చెందిన ఉన్నత పాఠశాలల ఫిజిక్స్ ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ మాట్లాడుతూ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై పట్టుసాధించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కంప్యూటర్ లిటరసీపై సమగ్ర అవగాహన కలిగి ఉండేలా ఉపాధ్యాయులు శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక చొరవ చూపుతూ వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కె. రాజ్‌కుమార్, చ.నాగరాజు, సీఆర్ పీలు పి. గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొంటున్నారు.

# అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో జగిత్యాల జగిత్యాల ఎమ్మెల్యే



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల మున్సిపల్ అతి పురాతన మున్సిపాలిటీ, యావర్ రోడ్డు ను 60 ఫీట్ ల నుండి 100 ఫీట్ లకు విస్తరణ చేయటం జరిగింది. 2021లో 100 ఫీట్ లకు యావర్ రోడ్డు మాస్టర్ ప్లాన్ చేయటం జరిగింది. ముఖ్యమంత్రి గారే మున్సిపల్ శాఖ మంత్రి కాబట్టి,యావర్ రోడ్డు విస్తరణ అతి త్వరలో చేయాలని సభ అధ్యక్షులు ద్వారా కోరారు. జగిత్యాల ఇరిగేషన్ ఎక్కువ ఉన్న ప్రాంతం కమాండ్ ఏరియా ప్రాంతం కాబట్టి రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా కాలువల మరమ్మతులు చేపట్టాలని సభలో కోరారు. జగిత్యాల,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్గ ప్రాతినిధ్యం వహించే ధర్మపురి నియోజకవర్గాలకు సంబంధించి రోల్లవాగు ప్రాజెక్ట్ అటవీ అనుమతులు రాక గేట్ల బిగింపు ఆలస్యం అవుతుంది. ముఖ్యమంత్రి ,ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సభాధ్యాక్షుల ద్వారా కోరారు.

# పూర్వపు విద్యార్థుల వంట పాత్రలు వితరణ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** మండలంలోని శెట్టిపేట పంచాయితీ మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాల 2006-07 పూర్వపు విద్యార్థులు అభయాంజనేయ స్వామి ఆలయానికి వంట పాత్రలు విరాళంగా అందించారు కెలవాతికి చెందిన కృష్ణవేణి అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించగా పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులు రూ 35 వేలు విలువ చేయు వంట పాత్రలు అందించారు

# జనవరి 3న మండల సర్వసభ్య సమావేశం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** జనవరి 3న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లీలా మాధవి తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు

# వార్షిక నేర నివేదిక పత్రిక సమావేశం



**నేటి సాక్షి,కొమురం భీమ్ ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లా వార్షిక నేర నివేదిక పత్రిక సమావేశాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్, ఐపీఎస్ గారు పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో 2025 సంవత్సరానికి సంబంధించిన నేర గణాంకాలు, నమోదైన కేసుల వివరాలు, నేరాల నియంత్రణకు చేపట్టిన చర్యలు, శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ శాఖ చేసిన కృషిని వివరించారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా నియంత్రించగలమని, చట్టసువ్యవస్థల పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు, భవిష్యత్‌లో నేరాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాగజనగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, సీఐలు, ఎస్ఐలు మరియు వివిధ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటమి ఎరగని నేత

**ఆరు సార్లు వార్డు సభ్యుడిగా గెలుపు**

**అభినందించిన సర్పంచ్ వార్డు సభ్యులు**



**నేటిసాక్షి జగదేవపూర్ :** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కిష్టాపురం ఆంజనేయులు వరుసగా ఆరుసార్లు వార్డు సభ్యుడిగా గెలిచి ఓటమి నేతగా పేరు ప్రతిష్టలు సాధించారు. ఆరు పర్యాయాలు గ్రామంలో వార్డ్ సభ్యుడిగా పోటీ చేస్తూ గెలుపొందారు. మొన్న జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో నాలుగో వార్డ్ అభ్యర్థిగా పోటీచేసి రెండు సార్లు హ్యాట్రిక్ సాధించారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం అనంతరం రెండుసార్లు హ్యాట్రిక్ సాధించిన వార్డు సభ్యులు ఆంజనేయులను సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కలిసి శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ ఆరుసార్లు వార్డు సభ్యులుగా గెలవడం అభినందనీయమన్నారు. ప్రజల మన్ననలు పొందిన వార్డు సభ్యులు ఆంజనేయులను మిగతా వార్డు సభ్యులు ఆదర్శంగా తీసుకొని తీసుకోవాలని సూచించారు. నిత్యం గ్రామములో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీరామ్ రెడ్డి అశోక్, బునారి రాజు, వెంకటేశం, పద్మ, నీరజ, అశ్విని, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**నేటిసాక్షి జగదేవపూర్:** గొర్రె మేకల పెంపకదారులు తప్పకుండా గొర్రె మేకలకు నట్టల నివారణ మందును వేయించాలని స్థానిక సర్పంచ్ రజిత పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో పశు వైద్యాధికారి శ్వేత ఆధ్వర్యంలో గొర్రె మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో గొర్రె మేకలకు నట్టల నివారణ మందులు వేస్తున్నామని వివరించారు. గ్రామంలో గొర్రె మేకల పెంపకదారులు తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని సూచించారు. ఈనెల 31 వరకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని గొర్రె మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గొర్రె మేకల పెంపకదారుల సంఘం అధ్యక్షుడు బండారి కిష్టయ్య, వైద్య సిబ్బంది మౌనిక, గోపాలమిత్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అభినందన సభ

**ఇంటర్నేషనల్ వాకర్స్‌లి లిప్రెసిడెంట్**

**డా: రవిరాజుకు ఘన సన్మానం**




**నేటి సాక్షి తిరుపతి29:** ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన పుత్తూరు కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పి రవి రాజు, సెక్రటరీగా ఎన్నికైన కోనేటి రవిరాజు, కోశాధికారిగా ఎన్నికైన ముని కృష్ణ యాదవ్ లను మంగళవారం సాయంత్రం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా సన్మానించనున్నట్లు వినాయక సాగర్‌వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు, కార్యదర్శి చంద్ర, కోశాధికారి రామసుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతి చిత్తూరు జిల్లాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయిలో పదవులు లభించడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. వీరితోపాటు 302 జిల్లా గవర్నర్ రామచంద్రారెడ్డి, కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రీజనల్ కౌన్సిలర్ వినాయగం లను అభినందించనున్నట్లు వారు తెలిపారు. ఈ అభినందన సభకు తిరుపతిలోని అన్ని విభాగాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరుకావాలని సుబ్రహ్మణ్యం రాజు పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో వాకర్స్ సభ్యులు హాజరై సన్మాన సభను విజయవంతం చేయాలని కోరారు.

# అపోలో ఎన్ఎస్ఎస్ శిబిరం

- **గ్రామస్థులతో మమేకమై సేవ చేయాలి: ప్రొ. ఎం. పోతరాజు**






**నేటి సాక్షి తిరుపతి :** చిత్తూరు మండలం తాళంబేడు గ్రామంలో దిఅపోలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరం సోమవారం ప్రారంభమైంది. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనమే కాదు మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ భావనను గ్రామస్థులు, విద్యార్థుల్లోకి తీసుకెళ్లడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం, విద్యార్థులు చక్కగా ముస్తాబై ఉండటం, యూనిఫారం సక్రమంగా ఉండటాన్ని ఆయన ప్రశంసించారు. విద్యార్థులు ఏ స్థాయికి ఎదిగినా తమ పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల కోసం సేవ చేయాలనే భావన పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను, సేవాభావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. ప్రతిఫలం ఆశించకుండా చేసే సేవే నిజమైన సేవ అని ఆయన స్పష్టం చేశారు. తాళంబేడు జెడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ ప్రకాష్‌బాబు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావం, మానవీయ విలువలు, బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ముస్తాబు అంటే కేవలం శరీర శుభ్రతకే పరిమితం కాకుండా పరిసరాలు, మానసిక శుభ్రత కూడా అవసరమని విద్యార్థులకు తెలియజేస్తూ అపోలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. శిబిరం తొలి రోజున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తాళంబేడు జెడ్పీ హైస్కూల్ పరిసరాలను శుభ్రపరిచి, స్వచ్ఛ భారత్ లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిశుభ్రత, సామాజిక బాధ్యత ప్రాముఖ్యతను తెలియజేసేలా ఒకఅవగాహనా స్కిట్‌ను కూడా ప్రదర్శించారవారం రోజుల పాటు కొనసాగనున్న ఈ శిబిరంలో బాల కార్మికత్వ నిర్మూలనపై అవగాహన, ఒత్తిడి నివారణకు యోగా, డ్రైవింగ్ భద్రత, మాసిక ఆరోగ్య పరిశుభ్రత, సైబర్ సెక్యూరిటీ, పొగత్రాగడం మానేయాలనే అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రకాష్, విఆర్‌వో ఆనందనాయుడు, ఫస్ట్ అసిస్టెంట్ రెడ్డయ్యనాయుడు, అపోలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హేమాద్రి రెడ్డి, యూనిట్–1 ఆఫీసర్ గాయత్రి, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసాన్ని చూరగొనాలి.



**నేటి సాక్షి వికారాబాద్:** గ్రామాలలో నూతనంగా గెలిచిన వార్డు సభ్యులు ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ జిల్లా నాయకులు వార్డు సభ్యులకు సన్మానించి సూచించారు. సోమవారం క్లబ్ హాలు లో వికారాబాద్ నియోజక వర్గంలో నూతనంగా ఎన్నికైన సిపిఎం వార్డ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామాల సీపీఎం వార్డు ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చురగొనాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో రాజి లేని పోరాటాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అట్టడుగు పేదలను గుర్తించి అందరికీ సమన్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.ఎంతో విశ్వాసంతో ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రజల హక్కులను కాపాడడంలో రాజీ లేని ఉద్యమాలు చేయాలని సూచించారు.గెలిచిన ఓడిన ప్రజల మధ్య ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు. భూస్వామ్య భావజాలం, ఆధిపత్య దొరణులతో ప్రజల మధ్య విద్వేష కులం, మతం ప్రాంతం పేర ఎన్ని అడ్డంకులు సృష్టించిన, ప్రజలను సంఘటితం చేసి స్వేచ్ఛయుత ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన చరిత్ర సీపీఎందే అని అన్నారు. ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఆపసహ్యం చేస్తున్న తరుణంలో సీపీఎం పోటీలో ఉండటమే కాకుండా, పోటీకి సిద్ధంగా ఉండే వారికి సైతం మద్దతుగా నిలిచామని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధాన బూర్జవా పార్టీలు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణి చేసినా ప్రజలు సీపీఎం ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలను చూసి ఆదరించారని అన్నారు. జిల్లాలో అధికంగా ఎన్నికైన సర్పంచ్ లు వార్డు సభ్యులలో అధికంగా యువత ఉండటం మంచి పరిణామమని, ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేసి ప్రజా అభిమానం చూరగొనాలని సూచించారు. వికారాబాద్ మండల పరిధి ఎర్రవల్లి, జైదు పల్లి, ధరూర్ మండలం పరిధిలోని సోమారం, రుద్రారం మోమిన్‌కలాన్ మోమిన్ కలాన్, మోమిన్ కుర్ద్ పరిధిలో వార్డులకు సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీ చేయగా 6 వార్డులలో గెలుపొందారని,వీరికి సన్మానం చెయ్యడము జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్ నవీన్,నాయకులు మహిళసంగం జిల్లా కార్యదర్శి అనసూయ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అగ్బర్, కేవీపీస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్, జగన్న, యాదయ్య అలెండ్ శ్రీనివాస్ రాజు ప్రభాకర్ రాములు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ నూతన అడహాక్ కమిటీ నియామకం.



- **జిల్లా కన్వీనర్, కో కన్వీనర్‌లను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ.**
- **జిల్లా కన్వీనర్ గా ఆసిఫ్ హుస్సేన్ కో కన్వీనర్ గా జీ నర్సింలు.**

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్‌వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఒఖఔజీ–ఎ143) ప్రస్తుతం ఉన్న కార్యవర్గాన్ని రద్దు చేస్తూ, నూతనంగా అడహక్ కమిటీని నియమించారు. వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా ఆసిఫ్ హుస్సేన్ కో–కన్వీనర్లుగా జీ. నర్సిములు, ప్రహ్లాద్ చారి, టి.ఆనంద్, శ్రీనివాస్లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ లు నియామక పత్రాలు జరిచేశారు..వికారాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా జావేద్,కో–కన్వీనర్‌గా రాజులను నియమించారు. వికారాబాద్ జిల్లాలో పూర్తిస్థాయి కమిటీని నియమించే వరకు టీయూడబ్ల్యూజె యూనియన్‌కు సంబంధించిన అన్ని బాధ్యతలు ఈ జిల్లా అడహక్ కమిటీ నిర్వహిస్తుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,జనరల్ సెక్రటరీ మారుతి సాగర్‌లు తెలిపారు.. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వికారాబాద్ జిల్లా నూతన ఆడహాక్ కమిటీ ని నియమించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గంతో పాటు, 33 జిల్లాల నుంచి యూనియన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే నూతన కన్వీనర్ అసిఫ్ హుస్సేన్, కో కన్వీనర్ లు జీ. నర్సిములు, ప్రహ్లాద్ చారి, టి.ఆనంద్, శ్రీనివాస్‌లు మాట్లాడుతు వికారాబాద్ జిల్లాకు టీయూడబ్ల్యూజే నూతన ఆడహాక్ కమిటీ ని నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు అల్లంనారాయణ, జనరల్ సెక్రటరీ మారుతి సాగర్ లకు, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు వికారాబాద్ జిల్లా లో టీయూడబ్ల్యూజే యూనియన్ ను పూర్తి స్థాయిలో బలోపేతం చేయడం జరుగుతుందని వారు అన్నారు...జిల్లా లో జర్నలిస్టల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వారు స్పష్టం చేసారు. వికారాబాద్ జిల్లాలో ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడేషన్ లు, ఇల్లాస్థలాలు వచ్చేంత వరకు నిరంతరం పోరాటం చేస్తామని వారు వివరించారు.జిల్లా లో ఉన్న ప్రతి జర్నలిస్ట్ కు టీయూడబ్ల్యూజే(ష్ట–143) సంఘం తోడుగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. **వికారాబాద్ జిల్లాలో టీయూడబ్ల్యూజే(ష్ట్ర-143) సంఘం బలంగా ఉందని వారు వివరించారు..జిల్లా లో అన్ని నియోజీగా వర్గాల్లో యూనియన్ నూతన కమిటీలను కూడా త్వరలో నియమించడం జరుగుతుందని వారు తెలిపారు...నిరంతరం జర్నలిస్ట్ లకోసం పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే(ష్ట్ర-143) సంఘంకు జిల్లా లో ఉన్న ప్రతి జర్నలిస్ట్ సహకారం అందించాలని తెలిపారు.**

# చలో అసెంబ్లీ ముట్టడి

- **మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లుల కోసం అరెస్ట్ అయిన సర్పంచ్లను బేసిరతుగా విడుదల చేయాలి**
- **తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్**

**నేటి సాక్షి తొగుట:** నరసింహులు అసెంబ్లీకి వెళ్లే మంత్రులు ఎమ్మెల్యేల్లారా మా తాజా మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మనస్థాపానికి గురై సర్పంచులు చలో అసెంబ్లీ బాటబట్టి అసెంబ్లీ ముట్టడిస్తందుకు చేరుకుంటున్నారు అని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ చందాపూర్ మాజీ సర్పంచ్ అన్నారు కొంత మంది సర్పంచులను హైదరాబాద్కు చేరుకోకుండా కట్టుదిట్టంగా వివిధ మండలాల్లో పోలీసులు అర్ధరాత్రి తాజా మాజీ సర్పంచ్లను అరెస్టు చేస్తున్నారు ఇది అన్యాయం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేసి దేశానికి ఆదర్శంగా గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దినారు అలాంటివారు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే ప్రభుత్వం కనీసం పెండింగ్ బిల్లులపై షష్టత ఇవ్వక కనీసం ప్రభుత్వం జ్ఞాపకం చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు



ప్రజా పాలన ప్రభుత్వంలో తాజా మాజీ సర్పంచుల పై కక్ష సాధింపు సాధింపు ఎందుకు అన్నారు ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్ర ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఉదయ్ కుమార్‌కు ఘనంగా సన్మానం

- **కష్టపడి పని చేసే వారందరికీ సముచిత స్థానం.. నిస్సార్ అహ్మద్**



**నేటి సాక్షి, అన్నమయ్య, :** పదవి అలంకార ప్రాయం కాదని అది ఒక భాధ్యతతో కూడుకుందని పార్టీ కోసం కష్టపడి పని చేసే వారందరికీ సముచిత స్థానముంటుందని మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ అన్నారు. మదనపల్లె నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత నిచ్చారని రాష్ట్ర స్థాయి పార్టీ పదవులు కేటాయింపు హర్షనీయమని నిస్సార్ అహ్మద్ వెల్లడించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శి స్థాయి వరకు ఎదిగిన మదనపల్లి కు చెందిన ఉదయ్ కుమార్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మదనపల్లి నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను పార్టీ గుర్తించి నేడు ఆయనకు ఉన్నత పదవి అప్పజెప్పిందని నిస్సార్ అహ్మద్ అన్నారు. ఈ మేరకు సోమవారం మదనపల్లి పట్టణంలోని అవెన్యూ రోడ్డులో గల వైసీపీ కార్యాలయంలో ఉదయ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైనందుకు నిస్సార్ అహ్మద్ చేతుల మీదుగా ఆయనకు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛమందించి సన్మానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైసీపీ లో కష్టపడి పని చేసే వారందరికీ సముచిత స్థానం లభిస్తుందని, పదవి అలంకార ప్రాయం కాదని ఒక భాధ్యత అని ఇచ్చిన పదవిని బాధ్యతగా మల్చుకోవాలని ఒక ఉదాహరణగా ఆనాటి నుండి ఎన్నో అవమానాలకు లోనై దౌర్జన్యాలను ఎదుర్కొని పార్టీ పతిష్టకు పునాదులు వేసిన సీనియర్ నాయకులు జడ్పీటీసీ ఉదయ్ కుమార్ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కావడం హర్షించదగ్గ విషయమని నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఉదయ్ కుమార్ లాంటి సీనియర్ నాయకుడికి రాష్ట్ర స్థాయిలో పదవి రావడమంటే అంత ఆషామషి కాదని ఎంత గుర్తింపు పొంది ప్రజాసేవ చేస్తే గుర్తింపు లభిస్తుందని పదవులు ఊరికే రావని పార్టీ కోసం ఎంతో శ్రమించిన ఉదయ్ కుమార్ చేసిన సేవలను గుర్తించి ఆయనకు రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి.మిధున్ రెడ్డి ఎంతగానో మదనపల్లెకు ప్రాముఖ్యత ఇచ్చారు. అందులో భాగంగానే పార్టీ కోసం శ్రమించిన వారి సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవులు కేటాయించారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి అనంతపురం పార్లమెంటు పరిశీలకులుగా, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి వైసీపీ కౌన్సిల్ సభ్యులుగా, ఏపీఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ సభ్యులుగా, ఉదయ్ కుమార్ రాష్ట్ర వైసీపీ కార్యదర్శిగా నియమించి మదనపల్లెకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని నిస్సార్ అహ్మద్ తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించే నాయకులు వుండటం ఎంతో గర్వంగా ఉందని యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పని చేసే నాయకులు ఉన్నారు. వారందరిని మమేకం చేసుకొని అందరి సమన్వయంతో తిరిగి జగన్ మోహన్ రెడ్డి ని సీఎం చేయాలనే సంకల్పంతో పని చేద్దామని పిలుపునిచ్చారు. జగన్ 2.0 లో కార్యకర్తలకే అధిక ప్రధాన్యత వుంటుందని, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ పాలన సాగుతుందని వివరించారు. మదనపల్లె జడ్పీటీసీ, రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులని, జగన్ యువసేన స్థాపించి, మొట్టమొదటి సారిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు.

**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లా మధ్య నిషేధ ఆబ్కారీ అధికారి కె.విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో 28.12.2025 ఆదివారం రోజు మోమినపేట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో (01 )గంజాయి కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. వివరాల ప్రకారం రానున్న నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని వికారాబాద్ జిల్లా బోర్డర్ లో డీటీఫ్(డీటీఫ్) వికారాబాద్ టీం మర్పల్లి మండల పరిధిలోని మొగిలిగుండ్ల చౌరస్త దగ్గర రూట్ వాచ్ చేస్తుండగా ఒక వ్యక్తి గ్లామర్ బైక్ పై ఒక బ్యాగ్ పెట్టుకొని బుదేరా చౌరస్తా నుండి మర్పల్లి వైపు వస్తుండగా అట్టి వ్యక్తిని ఆపి బ్యాగ్ ను సోదా చేయగా అందులో ఎండు గంజాయి లభిచిశీది దాని పరిమాణం(2.026)కేజీలు ఉండెను. అట్టి వ్యక్తి ని అదుపులోకి తీసుకొని ఎండు గంజాయి, గ్లామర్ బైక్, మొబైల్ సీజ్ చేసినారు, అట్టి వ్యక్తి వివరాలు పేరు: బుసరెడ్డిపల్లి శివ కుమార్ బసప్ప వయస్సు:33 సంవత్సరాలు, హైదలపూర్ గ్రామం మునిపల్లి మండల్, సంగారెడ్డి డిస్ట్రిక్ట్ అని తెలిపారు. తదుపరి అ వ్యక్తిని విచారించగా తక్కడపల్లి గ్రామం మునిపల్లి మండలంకు చెందిన గొల్ల ఈశ్వరయ్య వ్యక్తి నేను కలిసి గంజాయి సాగు చేసి విక్రయిస్తామని తెలిపాడు. పట్టుబడిన వ్యక్తి నిఅరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు, ఈశ్వరయ్య ని తర్వాత అరెస్ట్ చేస్తామని డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ కె.శ్రీనివాస్ తెలిపినారు.ఇట్టి దాడుల్లో ఎస్సై బి .ప్రేమ్ కుమార్ రెడ్డి సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, శివప్రసాద్,హనుమంతు, రవికిరణ్, మహేందర్, కుమార్‌లు పాల్గొన్నారు.ఈ విధంగా అక్రమంగా గంజాయి



ని త్రాగడం, అమ్మడం, కలిగి ఉండటం చట్ట రీత్యా నేరం కావున ఎటువంటి "మాదకద్రవ్యాల" సమాచారం ఉన్న కింద తెలిపిన నంబర్స్‌కి సమాచారం ఇవ్వ వల్సింది గా కోరుచున్నాము. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మాధక ద్రవ్యాల నివారణకు తెలంగాణ ప్రభుత్వం, వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఎంతగానో కృషి చేస్తుంది. నిక్కచ్చిగా వ్యవహరిస్తుంది కావున ప్రజలు అందరు సహకరించ గలరని కోరుచున్నాము అనిజిల్లా మధ్య నిషేధ ఆబ్కారీ అధికారి కే .విజయభాస్కర్ తెలిపారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న విక్రమార్క

- **శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు**



**నేటి సాక్షి - రాజన్న సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని పీహెచ్‌డీ పూర్తి చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల విక్రమార్క సోమవారం దర్శించుకున్నారు. అనంతరం నర్మేట రమేష్ అడ్వికేట్ రాష్ట్ర ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, అపద్బంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కేనపెల్లి భాస్కర్ విక్రమార్కను రాజన్న శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ, ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని పీహెచ్‌డీ సాధించి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడిగా ఎదగడం గర్వకారణమని పేర్కొంటూ విక్రమార్కకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అక్కేనపెల్లి భాస్కర్, నర్మేట రమేష్ అడ్వికేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నవీన్ అడ్వికేట్, గంగాధర్ అడ్వికేట్, సారన్న, అఖిల్, జహీర్, సుకుమార్, నవీన్ (లడ్డు), నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో విశేష కృషి





- **పోలీస్ అధికారులకు నగదు రివార్డులు అందించిన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్**

**నేటి సాక్షి:** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో ప్రభుత్వ నిషేధిత గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో విధుల పట్ల బాధ్యత, నిబద్ధతతో విశేష కృషి చేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో, గంజాయి సాగు, అక్రమ రవాణా నిరోధానికి కృషి చేసిన అధికారులకు మరియు సిబ్బందికి నగదు రివార్డులు అందించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ,...



"సమాజానికి ముప్పుగా మారుతున్న గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనలో జిల్లా పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేయడం అభినందనీయం. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా ఇదే విధమైన అంకితభావం, చిత్తశుద్ధి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ గంజాయి రహిత జిల్లాగా ఆసిఫాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ గారు సూచించారు.

## నూతన సంవత్సర క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి29:** మండలంలోని మండల వనరుల కేంద్రంలో సోమవారం యూటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండరు, నూతన సంవత్సర డైరీని యుటిఎఫ్ నాయకులు,మండల విద్యాశాఖాధికారి కేశవరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలాధ్యక్షులు ఈ.సహదేవయ్య, మండల కార్యదర్శి లోకనాథ్ రెడ్డి,ఆర్థిక కార్యదర్శి దుర్గం రమేష్,జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి,మహిళా నాయకురాలు రాజేశ్వరి,నాయకులు వేణుగోపాల్, హరినాథ్, జగన్, శంకరయ్య, బల్లారపు మురళీ, బాబురమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తంగడంచ భూముల్లో మెగా సీడ్ పార్క్

**జైన్ పరిశ్రమ అభివృద్ధి చేసి ఉపాధి కల్పించాలి**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.రమేష్.బాబు**



**నేటి సాక్షి 29 విజయవాడ:** తంగడంచ ఫారం రాష్ట్ర విత్తన ఉత్పత్తి క్షేత్రంలోని 1600 ఎకరాల ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి మెగాసిడ్ పార్కు ,జైన్ పరిశ్రమ ను అభివృద్ధి చేసి స్థానిక యువత కు ఉపాధి కల్పించాలని. కేంద్రియ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఐఎస్ కి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మేలు రకమైన విత్తన వంగడాలను (నేసనల్ సీడ్ ఫారం) ఒకప్పుడు దేశానికీ అందించిన తంగేడంచ ఫారం 1600 ఎకరాల ప్రభుత్వ భూములు నేడు అభివృద్ధికి నోచుకోక అటవీను తలపిస్తున్నాయరు. 2017లో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ చంద్రబాబు నాయుడు మెగాసిడ్ పార్కుమరియు జైన్ పరిశ్రమను ప్రారంభించారని, అయితే ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ భూములు అభివృద్ధి చెంధితే నందికొట్కూరు నియోజకవర్గం లో నిరుద్యోగ సమస్య పూర్తిగా రూపుమాపుతుందని,ఈ భూముల అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. ఎవరు పట్టించుకోకపోవడం వల్లఅన్యాక్రాంతమవుతున్నాయి.ప్రస్తుతం జైన్ పరిశ్రమలో పట్టుమని పదిమంది కూడా ఉపాధి పొందే పరిస్థితి లేదన్నారు.. కావున ఈ భూముల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ప్రజలకు ఉపాధి కల్పించే ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఈ భూముల్లో ఏర్పాటు చేస్తే అన్ని సాగునీరు, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కావున భూముల అభివృద్ధికి దృష్టి కేంద్రీకరించాలని వారు కోరారు..

## రైతుపై పిడి ఆక్ట్ పెట్టడం దుర్మార్గమైన చర్య



**నేటి సాక్షి 29 పాములపాడు :** అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తు నిరంతరం ప్రజాసమస్యలు రైతన్న సమస్యలపై పోరాటం చేస్తున్న అప్పలరాజు పై పీడీ యాక్ట్ పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రభుత్వం యొక్క దుర్మార్గ చర్య అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి వెంకటేశ్వరరావు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి సోమన్న సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు దుయ్యబట్టారు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. ప్రజల ప్రయోజనాలకి హాని కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అప్పలరాజును ఉద్దేశపూర్వకంగా పీడీ యాక్ట్ పెట్టి తన అడ్డును తొలగించుకోవాలని ప్రభుత్వం భావించడం అన్యాయమనీ ఇది సబబు కాదన్నారు ఎస్సీ ,ఎస్టీ పేద రైతుల భూములన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్నందుకు. ఇది జీర్ణించుకోలేని ప్రభుత్వం ఆయన మీద పీడీ యాక్ట్ పెట్టి జైలు పాలు చేయడం అన్యాయం. అక్రమన్నారు ఈరోజు బ్యాంకులు దోచుకున్న వాళ్ళు ,గూండాలు, రౌడీలు అక్రమ వ్యాపారాలు చేస్తున్న వాళ్లు అందరూ అసెంబ్లీ లోను, బయట స్వేచ్ఛగా తిరుగుతుంటే ప్రజల కోసం మాట్లాడే వాళ్ళ గొంతు నొక్కి లోపల పెట్టడం అన్యాయం అన్నారు.పీడీ యాక్ట్ అంటే ప్రజల మానప్రాణాలు ,ధన దుర్వినియోగం చేసే వారిని, దేశద్రోహులు లపై పీడీ యాక్ట్ పెడతారనీ .కానీ ఉద్యమకారులపై కేసులు పెట్టడం ఏమిటని ఈ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఇది భవిష్యత్తులో ప్రజల కోసం నిలబడే వాళ్ళని అణిచివేసే పని అని దీన్ని ప్రజాతంత్ర వాదులందరూ కూడా వ్యతిరేకిస్తున్నారన్నారు. వెంటనే అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ను తీసివేయాలని అతన్ని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు

# గోకులం షెడ్లతో రైతులకు ఎంతో ప్రయోజనం

ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నేటి సాక్షి పాములపాడ:** గ్రామీణ ప్రాంతాల్లో గోకులం షెడ్లతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండలంలోని మద్దూరు గ్రామంలో రూ.10 లక్షలతో ఐదు మినీ గోకులం షెడ్లను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, నందికొట్కూరు సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం, పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాలతో రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడి కేంద్రాలలో ఐసీసీఈ కార్యక్రమాలు

- సీడీపీఓ భాగ్యమ్మ



**నేటి సాక్షి, అన్నమయ్య,:** స్థానిక నియోజకవర్గ పరిధిలోని బి. కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో (ఐసీసీఈ) చిన్నపిల్లల సంరక్షణ మరియు విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ భాగ్యమ్మ తెలిపారు. శనివారం మండలంలోని వేపూరికోట పంచాయతీ రెడ్డివారిపల్లి అంగన్వాడి కేంద్రంలో ఇసీసీఇఈసీసీఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ 3నుండి 6సంవత్సరాల లోపు పిల్లలకు పాఠశాలలోని వస్తువుల ద్వారా పాత పాటలు, బొమ్మల ద్వారా ప్రీస్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా పిల్లలకు శారీరకా అభివృద్ధి, భాషా వృద్ధి, మేధావృద్ధి, సృజనాత్మకాభివృద్ధి, సాంఘిక భావోద్వేగా అభివృద్ధిల గురించి పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు చిన్న పిల్లలకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యమ్మ, అంగన్వాడి టీచర్ వెంకటరమణమ్మ, లలితమ్మ, హెల్పర్ శైలజ, ఈశ్వరమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు..

# కరీంనగర్ కార్పొరేషన్

కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

డీసీసీ అధ్యక్షుడు 'మేడిపల్లి'



**నేటిసాక్షి, కరీంనగర్:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యం స్పష్టం చేశారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లను 6 జోన్లుగా విభజించామని, ప్రతీ జోన్‌కు ముగ్గురు సభ్యులను నియమించనున్నామని పేర్కొన్నారు. ఒకరు సెక్రటరీ, ఇద్దరు సెక్రటరీలుగా వ్యవహరిస్తారని, కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చి, పదవుల్లో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రతినిధులు నమిండ్ల శ్రీనివాస్, రుద్ర సంతోష్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్, వైద్యుల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో బైక్ దగ్ధం



**నేటి సాక్షి,నల్లబెల్లి ,డిసెంబర్ 27 :** నందిగామ గ్రామానికి చెందిన బొగ్గుల చిన్న కార్తి ఇంటి వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా బైక్‌తో పాటు ఇంట్లోని వస్తువులు దగ్ధమై సుమారు రూ.80,000 నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భూక్యా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చి, సహాయానికి ముందుకు రావాలని గ్రామస్తులను కోరారు.

# మాజీ సర్పంచుల చలో హైదరాబాద్ భగ్నం

- ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు



**నేటి సాక్షి, ఎండపల్లి:** చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచులను వెల్గటూర్ పోలీసులు సోమవారం అడ్డుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా తమకు రావలసిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి ఉమ్మడి వెల్గటూర్ మండలం నుండి మాజీ సర్పంచులు హైదరాబాద్ కు తరలి వెళ్లేందుకు సిద్ధమైన వేళ వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి రెండేళ్లు అవుతోందని ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో.. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాల మీదికి వస్తుందని వాపోయారు. పైగా బిల్లులు చెల్లించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అన్యాయం అని పేర్కొన్నారు. తమ గోడును వినిపిస్తే అసెంబ్లీ సమావేశాల్లో నైనా చర్చించి న్యాయం చేస్తారని ఆశతో వెళుతున్న తమను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేసి అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్న తమను ఆదుకోవాలని మాజీ సర్పంచులు అనుమండ్ల తిరుపతి, గంగుల నాగేష్, కొప్పుల విద్యాసాగర్, బోడకుంటి రమేష్, మెరుగు కొమురయ్య, చల్లూరి రామచంద్రం, మెతుకు స్వామి, గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దుర్గం తిరుపతి తదితరులు డిమాండ్ చేశారు.

# పట్టించుకోని మున్సిపల్ అధికారులు

- చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లోని హౌసింగ్ బోర్డుకాలనీలో ఆరు నెలలుగా బాగు చేయని మ్యానువల్
- ప్రమాదకరంగా మారిన రోడ్డు
- ఎన్ని సార్లు విన్నవించినా నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు
- పైసలు ఇస్తే కానీ ముందుకు కదలని పనులు
- అయోమయంలో కాలనీ వాసులు



**నేటి సాక్షి చేవెళ్ల:** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మ్యానువల్ ను అసంపూర్తిగా పూర్తిచేసి దాని చుట్టూ గ్రానైట్ రాళ్లు పెట్టి గాలికి వదిలేశారు గత ఆరు నెలలుగా ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రమాద కారంగా మారిన ఈ రోడ్డు గుండా నిత్యం వాహనాలు స్కూల్ బస్సులు నిత్యం వెళుతూ ఉంటాయని ఇంత చిన్న పనికి ఎందుకు అంత సమయం తీసుకుంటున్నారు అని అడిగితే దానికోసం ఇంజనీరు రావాలి దానికి ప్లాన్ చేయాలి దానికి డబ్బులు రిలీజ్ కావాలి అని కాకమ్మ కథలు చెబుతూనే ఉన్నాడు కాలనీలో ఇంటి పనులు మాత్రం ముక్కు పిండి వసూల్ చేస్తున్నారు ఒకవేళ పన్ను కట్టడం లేటు ఐతే అసలు పన్నుకు మిత్తి వేసి వసూలు చేస్తున్నారని వాపోయారు అతి త్వరలో ఈ మ్యానువల్ రోడ్డు పనులు సకాలంలో చేయకపోతే కాలనీ వాసులు అందరూ కలిసి మునిసిపల్ ఆఫీసును ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలిపారు

# పోలీసులకు భవిష్యత్‌లో వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం



- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా ని కలిసిన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బృందం. అనంతరం పత్రిక మిత్రులతో మాట్లాడుతూ ఈ విధంగా స్పందించిన డాక్టర్ మెతుకు ఆనంద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులపైన వరుసగా జరుగుతున్న అక్రమాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎక్కడ తప్పు జరగకుండా చూసుకుంటామని, ఎవరైనా తప్పుగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపైన కేసులు పెట్టడం మానండి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటివి జరగలేదు. వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారు అని మాదగ్గర ఆధారాలు ఉన్నాయి. రాబోవు రోజుల్లో ఖచ్చితమైన సమయంలో ఆధారాలతో సహా అన్ని బయటపెడతాం. శివారెడ్డి పేట్ చెరువు కబ్జాకు గురి కాబోతుందన్న సమాచారం ఉంది. తొందర్లో శివారెడ్డి పెట్ చెరువును కూడా సందర్శిస్తాం. అలాగే కబ్జా వెనుకాల ఎవరి హస్తాలున్నాయి అనేది ఆధారాలతో సహా బయట పెడతాం. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి గుర్తుంచుకోవాలి రాజకీయంలో స్నేహపూర్వక, సోదరభావాన్ని పెంపొందించుకొని ముందుకుసాగాలి. కాదు, కూడదు అని అతి చేస్తే భవిష్యత్తులో రాబోయేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే అని గుర్తుపెట్టుకోండి. రాబోయే రోజుల్లో వడ్డీతో సహా మీకు తిరిగి చెల్లిస్తాం. కొంతమంది పోలీసులు కాంగ్రెస్ నాయకుల్లాగ వ్యవహరిస్తున్నారు. వారికి నేను హెచ్చరించేదొక్కటే భవిష్యత్తులో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. అప్పుడు మీరు ఎక్కడున్నా ఏ కలుగులో ఉన్న బయటకు లాగి మరి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం గుర్తుంచుకోండి.

# వైద్యాధికారుల సమీక్షా సమావేశం.

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో
- డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ స్వర్ణకుమారి.



**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి,స్వర్ణకుమారి సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వికారాబాద్,తాండూర్ ఐఎంఏ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్య పరిరక్షణకు ప్రైవేట్ వైద్యులు కూడా సహకరించాలని, ప్రతి ఆసుపత్రిలో వైద్యుల వివరాలు, అందించే సేవలు, అందించిన సేవలకు వసూలు చేసే ఛార్జీల వివరాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ సాధు సత్యానంద్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రదీప్ గౌడ్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఎం జయ ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐఎంఏ కార్య వర్గ సభ్యులు డిఎంహెచ్ఓని శాలువా బొకేతో సన్మానించారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లా పరిధిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది వివరాలు మరియు బడ్జెట్‌కు సంబంధించిన వివరాలు ఇప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా పరిధిలోని ఏంఎల్ఏచ్‌పి లతో సమీక్షా సమావేశం ఐడిఓసి మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగినది, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో అందించే సేవలు ఏ రోజు కా రోజు ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని రకాల సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి డిప్యూటీ డిఎం&ఎచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ శాంతియుతంగా జరుపుకోవాలి.

- డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..
- మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు.
- డీజేలు, అధిక శబ్ద పరికరాలపై పూర్తి నిషేధం, ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.లి
- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే,వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం.
- న్యూ ఇయర్ వేడుకల పేరుతో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు..

**నేటి సాక్షి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:** ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులతో కలసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. డిసెంబర్ 31న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఏ కార్యక్రమమైనా తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు.

**పోలీసుల సూచనలు..**

డిసెంబర్ 31న టపాసులు, మైకులు వినియోగించి ప్రజలను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటాం. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డీజేలు పూర్తిగా నిషేధం. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.

మద్యం మత్తులో వాహనాలు నడపడం,ర్యాష్ డ్రైవింగ్ చేయడం,వాహనాల సైలెన్సర్ తొలగించి శబ్ద కాలుష్యం సృష్టింసిచిన ,త్రిబుల్ రైడింగ్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే కేసులతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, మహిళలను ఇబ్బంది పెట్టడం లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. నూతన సంవత్సర వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం



సేవిస్తే కేసులు నమోదు చేస్తాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం. వారి వల్ల ప్రమాదం జరిగితే సంరక్షకులపై కూడా చర్యలు తీసుకుంటాం. పై నిబంధనల ఉల్లంఘనలపై ప్రజలు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ప్రజలు,యువత నూతన సంవత్సర వేడుకలను తమకుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై గళమెత్తిన ఆది

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రాష్ట్ర శాసనసభలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ అంశాలపై కీలకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయడంతో పాటు, గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా 2026-27 బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వారికి సమగ్ర సహాయం అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే సీఎం ప్రవాసి ప్రజావాణి ఫిర్యాదు కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. గల్ఫ్ కార్మికుల పిల్లల విద్యకు పెద్దపీట వేయాలని, సుమారు 10 లక్షల మంది గల్ఫ్ కార్మికుల పిల్లలు ఉన్న నేపథ్యంలో, 2026-27 విద్యా సంవత్సరానికి గురుకులాల్లో వారికి ప్రత్యేకంగా సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రవాసి భారతీయ దివస్ తరహాలో, రాష్ట్ర స్థాయిలో “ప్రవాసి తెలంగాణ దివస్” నిర్వహించి, ప్రవాసులను సత్కరించడంతో పాటు వారి సమస్యలను వినడం ద్వారా వారికి మనోధైర్యం కల్పించవచ్చని తెలిపారు. ఈ దిశగా ఖావీజావీ, చీూజ సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.గల్ఫ్ వలస తాత్కాలికమైనదని పేర్కొంటూ, గల్ఫ్ ఎన్ఆర్ఐల కుటుంబాలకు సంబంధించిన రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులను సులభతరం చేసి, ప్రభుత్వం వారి అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ కార్మికులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వంతు అందిస్తున్నారని, వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని ఆది శ్రీనివాస్ శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రతి నెల సుమారు 100 ప్రసవాలు



జరుగుతున్నాయని ప్రస్తుతం ఉన్న మాత శిశు సంరక్షణ(వీజఎ) ను 50 పడకలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు..

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**నేటి సాక్షి 29 పాములపాడు:-**

మండల కేంద్రమైన పాములపాడులో కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు నియోజవర్గ ఇన్చార్జ్ తేనే.నాగరాజు, మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీల ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్‌పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరు వేశారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తేనె నాగరాజు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు-డి.స్వామన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, తదితర నాయకులు మాట్లాడుతూ 1885 వ సంవత్సరం, డిసెంబర్-28 వ తేదీన బొంబాయి నగరంలోనీ గోకుల్ దాస్ తేజ్ పాల్ సంస్కృత కళాశాలలో మొట్ట మొదటి కాంగ్రెస్ సమావేశం బ్రిటిష్ రిటైర్డ్ ఐ సి ఎస్ అధికారి ఏవో హోమ్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంనకు ఉమేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షత వహించారని తెలిపారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 72 మంది ప్రతినిధులు పాల్గొని దేశ స్వతంత్ర ము కోసం కాంగ్రెస్ పార్టీ నీ స్థాపించారని పేర్కొన్నారు. మహాత్మ గాంధీ నేతృత్వంలో 1920 లో స్వాతంత్ర పోరాటంను ప్రారంభి, కాంగ్రెస్ పార్టీ అహింసా మార్గంలో స్వాతంత్రము సాధించినదని అన్నారు. ఈ రోజు దేశం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన పాత్ర పోషించినదని పేర్కొన్నారు. ముఖ్యంగా తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు అమలుచేసి దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించి ప్రజల కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో లాల్ బహదూర్ శాస్త్రి మరింత అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గరీబీ హటావో దేశ్ బచావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. మరియు బ్యాంకులను జాతీయం చేసి సామాన్యులకు అందుబాటులోకి తీసుకొని వచ్చారని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు లేని వారికి ఇండ్లు, భూమి లేని వారికి భూములు ఇవ్వడం జరిగినదని అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నేతృత్వంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీనీ అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, పీవీ నరసింహారావు నేతృత్వంలో సరళి కృత్రిమ విధానాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను తీసుకుని వచ్చి 100 రోజులు పనిదినాలను తీసుకుని అందరికి పని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దని, నేటి బిజేపి ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరును తొలిగించడం, కేంద్ర ప్రభుత్వం 100 శాతం ఇవ్వవలసిన గ్రాంట్ ను 60 శాతం కేంద్ర వాటా,40 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా గా మార్చడం ద్వారా త్వరలోనే ఈ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందని పేర్కొన్నారు. కాబట్టి దేశంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ నీ తిరిగి అధికారంలోకి తీసుకుని రావాలని కోరారు. కనుక ప్రజల చేత కాంగ్రెస్ పార్టీ ని తిరిగి తీసుకొని వచ్చేవరకు కృషి చేస్తామని, బీజేపీ నుండి దేశాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల భారీ కేకును కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. అందరికీ మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్ భాష, సుంకన్న గౌడు, పాములపాడు జూపాడుబంగ్లా, కొత్తపల్లి మండలాల నాయకులు అత్తావుల్లా, సికందర్, మద్దిలేటి, మనోహర్, ఇంతియాజ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పొదిలిలో కదం తొక్కిన ఆర్యవైశ్యులు

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన - అన్నా రాంబాబు**

**పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వెల్లంపల్లి శ్రీనివాస్, అన్నా రాంబాబు డిమాండ్..**



**నేటి సాక్షి, అన్నమయ్య:** ఆర్యవైశ్యులపై ఈ కూటమి ప్రభుత్వంలో వేధింపులు పెరిగిపోయాయని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలిలో అవినాష్ అనే యువకుడుపై ఎస్ఐ రక్తం వచ్చేలా కొట్టాడని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందితే ఆయన తండ్రి కోటేశ్వర రావును కొట్టారని మండిపడ్డారు. పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైశ్యులపై కక్ష్య సాధింపు, పోలీసుల వేధింపులు పెరిగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు రక్షణ లేదని వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఒకవేళ చర్యలు తీసుకోలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు అంతా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తామని పిడుగురాళ్ళలో జ్యోతి అనే మహిళపై పోలీస్ స్టేషన్లో బలవంతంగా సంతకాలు తీసుకుని వేధించారు. వైశ్యులపై పోలీస్ వేధింపులు పెరిగిపోయాయి. వ్యాపారస్తులకు, ఆర్యవైశ్యలకు భద్రత కల్పించండి. తిరుమలలో పరిపాలన గాడి తప్పింది. తిరుమలలో టీడీపీ నేతలు టికెట్లకే పరిమితమవుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా అంటే కూడా తప్పుడు కేసులు పెడుతున్నారు. వేధింపులకు గురి చేస్తున్నారు. తప్పు చేస్తే శిక్షించండి. తప్పుడు కేసులు పెడితే మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు 2. 0 చర్యలు తప్పవని మాజీ మంత్రి వెల్లంపల్లి హెచ్చరించారు. ఇక విషయాని కొస్తే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జీసి సుబ్బారావు మండిపడుతూ పొదిలిలో జరిగిన ఆర్యవైశ్యుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని లారీ అన్‌లోడ్ విషయంలో ఎరువుల వ్యాపారైనా యాదాల కోటేశ్వరరావు, వారి అబ్బాయి అవినాష్‌ను ఎస్ ఐ దారుణంగా కొట్టడం బాధ కలిగించిన విషయమని ఎస్ఐ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేకుంటే కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులంతా దూరం కాబోతారని రెడ్ బుక్ రాజ్యాంగం అండతో పోలీసులు తమ హద్దులు మీరి ప్రవర్తిస్తున్నారని మొదటి నుంచి ఆర్యవైశ్యులు టీడీపీ పార్టీకి చెందిన వాళ్ళమేనని మాపై కూటమి ప్రభుత్వానికి కనికరమే ఉంటే ఆర్యవైశ్య సోదరుడిపై దాడి చేసిన ఎస్ఐ పై తక్షణమే చర్యలు తీసుకొని అతడిని ఉద్యోగం నుంచి వైదొలగేలా చూడాలని లేనిపక్షంలో మా కార్యాచరణ తీవ్ర రూపం దాలుస్తుందని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. యదాల కోటేశ్వరరావు కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదిలి పట్టణానికి చెందిన యదాల కోటేశ్వరరావు మరియు వారి కుమారుడు అవినాష్ ను పొదిలి ఎస్ఐ వేమన విచక్షణా రహితంగా కొట్టి తీవ్రంగా గాయపరచిన తీరు బాధాకరమని విషయం కోటేశ్వరరావు స్వగృహానికి విచ్చేసి వారిని పరామర్శించానని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆర్యవైశ్యులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతానని అప్పటికి దిగి రాకపోతే ఆర్యవైశ్యులతో కలిసి కార్యాచరణను ఉధృతం చేస్తామని హెచ్చరించారు..

# ప్రజావానిలో 31 పిర్యాదులు స్వీకరణ




**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ :** జగిత్యాల ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్,ఆర్డిఓ లతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా,సమగ్ర విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. ఈరోజు మొత్తం 31 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

# లింగంపేటలో విషాదం...

## మనస్థాపంతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య...

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి :** చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో విషాదం నెలకొంది. మతిస్థిమితం సరిగ్గా లేక మనస్థాపానికి గురైన ఇందూరి రాములు (45) అనే వ్యక్తి సోమవారం ఉదయం తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడి తల్లి ఇందూరి సత్తవ్వ తెలిపిన వివరాల ప్రకారం.. రాములు గత కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. గతంలో రెండు వివాహాలై విడాకులు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది. 2017 నుంచి మతిస్థిమితం తప్పడంతో తల్లి సత్తవ్వ అతనికి చికిత్స చేయిస్తోంది.మందులు వాడుతున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. పైగా తరచుగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లడం, జీవితంపై విరక్తితో చనిపోతానని అంటుండేవాడు. సోమవారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో తల్లి సత్తవ్వ ఇంటి బయట ఎండలో కూర్చుంది. ఆ సమయంలో రాములే ఇంట్లో వంట చేస్తున్నాడు. గంట తర్వాత సత్తవ్వ ఇంట్లోకి వెళ్లి చూడగా, రాములు ఇంటి పైకప్పు దూలానికి పగ్గంతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆమె కేకలు వేయడంతో ఇందూరి రాజు అనే వ్యక్తి వచ్చి పరిశీలించగా అప్పటికే రాములు మృతి చెంది ఉన్నాడు. తన కుమారుడి మరణంపై ఎవరికీ ఎలాంటి అనుమానం లేదని, మనస్థాపం చెందే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడికి ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. ఇంటికి ఆసరాగా ఉండాల్సిన కొడుకు కళ్లముందే విగతజీవిగా పడి ఉండటంతో తల్లి సత్తవ్వ రోదనలు మిన్నంటాయి.

# సిర్పూర్ లక్ష్మీపూర్ భూ అక్రమాలపై కలెక్టర్ పిర్యాదు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్: 29** సిర్పూర్ (టి) మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సర్వే నం.47లోని 14.08 ఎకరాల భూమి వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించారు. భూ అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు నిబంధనల ప్రకారం సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ యజమానుల రికార్డులు, గత రిజిస్ట్రేషన్లు, హక్కుల బదలాయింపులు పరిశీలించి అక్రమాలు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో తహసీల్దార్ , రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు.ఇదే సందర్భంగా ప్రజావాణిలో పాల్గొన్న భూ బాధితులు సాన మల్లయ్య పేరా ఉషలు, తమ భూమిని అక్రమంగా ఇతరుల పేర్లపై నమోదు చేశారని ఆరోపిస్తూ న్యాయం చేయాలని అధికారులను కోరారు.

# నేల ఆరోగ్యం, సారవంతంపై విద్యార్థులకు అవగాహన

## వ్యవసాయ శాఖ అధికారి రుషేంద్ర మణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని బోతలపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద "నేల ఆరోగ్యం మరియు సారవంతం" అనే అంశంపై సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రుషేంద్ర మణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, పంటకి ఎంత మోతాదులో పోషకాలు అవసరం అవుతాయో మరియు నెలలో ఎ పోషకాలు ఎంత మోతాదు లో ఉన్నాయో మరియు పంటకి ఎంత అవసరం మేరకు వాడాలో తెలుసుకోవడానికి మట్టి నమూనా టెస్టింగ్ విధానం ఉపయోగపడుతుందని, దాని కోసం మట్టి నమూనా సేకరించడం మరియు టెస్టింగ్ గురించి మరియు సాయిల్ హెల్త్ కార్డ్ మొబైల్ యాప్‌ను ఉపయోగించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఏఈఓలు పార్వతి, ప్రియాంక, సైదులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం ఉంటుంది

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ

ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర అనన్యసాధ్యమని, సమాజానికి దిక్సూచిలా నిలిచే జర్నలిస్టులు వృత్తి నైతిక విలువలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువచ్చే జిల్లా, మండల స్థాయి జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఆయన అన్నారు. జర్నలిస్టుల ఐక్యత బలపడినప్పుడే వృత్తి పరమైన హక్కులు, గౌరవం కాపాడబడతాయని అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, అలాంటి ప్రయత్నాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నూతన కార్యవర్గం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ జగిత్యాల జిల్లాలో మీడియాకు మరింత గౌరవం తీసుకువస్తుందని ఆకాంక్షించారు. ఈ భేటీలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆశీస్సులు లభించడం తమకు మరింత ప్రోత్సాహాన్ని కలిగించిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ఐక్యత, వృత్తి పరమైన భద్రత అంశాలపై ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉపయోగపడే కార్యక్రమాలు, సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, మరియు శనిగరపు శ్రీనివాస్,

## కోశాధికారి బోయినపల్లి శ్రీధర్,

ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్ పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్,కల్లెడ హరీష్, సామ మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలవడమే ప్రెస్ క్లబ్ లక్ష్యమని వారు పేర్కొన్నారు. చివరగా నూతన కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని జీవన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

# పేదల పెన్నిధి.. రాగ్య నాయక్

- "జననేత ధీరావత్ రాగ్య నాయక్‌కు ఘన నివాళ్ళు"....
- 24వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదానం శిబిరం నిర్వహించిన నేతలు
- భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, అభిమానులు





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దివంగత మహానేత, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్య నాయక్ 24వ వర్ధంతి వేడుకలు సోమవారం కుటుంబ సభ్యులు, అభిమాలు, వివిధ పార్టీల నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బస్ స్టాండ్ ఆవరణలో గల వారి విగ్రహానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ, చీఫ్ విప్ భారతీ రాగ్య నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల, వివిధ కుల సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి, బడుగుబలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల పక్షాన నిలిచిన నేతగా పేరొందినారని, దేవరకొండ ఎమ్మెల్యే గా, ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఈ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి హయంలో 12కు 12 అసెంబ్లీ స్థానాలను గెలిపించుకున్నారని వారి సేవలను కొనియాడారు. .వారు నేటికి లేని లోటు ఎవరు తీర్చలేరని, వారిని హతమార్చిన మావోయిస్టులు సైతం ఇంతటి మహోన్నత నేతను కాల్చినందుకు చివరికి క్షమాపణలు చెప్పిన దుస్థితి ఎక్కడ జరగలేదని, కాబట్టి నూతనంగా ప్రజా ప్రతినిధులుగా బాధ్యత తీసుకున్న వారంతా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరుమరి కృష్ణయ్య, రామలింగయ్య, చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, మాజీ ఎంపిపి నందిని రవితేజ, మహమ్మద్ అలీ, నర్సిరెడ్డి, బెజ్జం సాయి, శౌరి, బాలాజీ నాయక్, చిట్టిబాబు, భాషా నాయక్, మాన్య నాయక్, లింగ నాయక్, సైదా నాయక్, గాజుల శ్రీను, మాలి కాంతారెడ్డి, తగలకొప్పుల సైదులు, సర్పంచ్లు శ్రీహరి, దశ్య, లింగ స్వామి, రమణ, గోపాల్, రమేష్, తులసిరాం, లాలా, కిరణ్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, ఇందిర గిరిబాబు, రాము నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన ఏటీడీవో

**నేటిసాక్షి, బెజ్జూర్:** మండలంలోని సోమిని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సోమవారం ఏటీడీవో చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు వంటశాల డార్మెంటరీ డైనింగ్ తరగతి గదులు పరిశీలించిన ఆయన పలు రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని సూచించినట్లు తెలిపారు. గత సంవత్సరం లాగా 100% ఉత్తీర్ణత సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంద్రం భిక్షమయ్య, ఉపాధ్యాయులు, బోధ నేతల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కూచిపూడిలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్

## సర్టిఫికెట్ సాధించిన విద్యా భారతి విద్యార్థిని



**నేటిసాక్షి తాండూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 27న హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ కూచిపూడి నాట్య ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. నాట్య కళా రత్న శ్రీ వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో గచ్చిబౌలి మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల నుంచి వచ్చిన సుమారు 5,700 మంది కూచిపూడి కళాకారులు ఒకే వేదికపై నృత్య ప్రదర్శన ఇచ్చి చరిత్ర సృష్టించారు. ఈ ప్రదర్శనకు "కూచిపూడి కళావైభవం-2"గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు గుర్తింపు లభించింది. ఈ గిన్నిస్ రికార్డ్‌లో తాండూర్ మండలం కిష్టంపేట్ గ్రామానికి చెందిన విద్యా భారతి హై స్కూల్ నాలుగో తరగతి విద్యార్థిని బద్దిపెల్లి లతిక కూడా భాగస్వామ్యమైంది. బద్దిపెల్లి శృతి %-% రమేష్ దంపతుల కుమార్తె అయిన లతిక, చదువుతో పాటు కళలపై ఆసక్తి పెంచుకుంటూ బెల్లంపల్లి నటరాజ అకాడమీలో కూచిపూడి కళాకారిణి అర్చన వద్ద నాట్య శిక్షణ పొందుతోంది. ఈ క్రమంలో గచ్చిబౌలి మైదానంలో జరిగిన మహత్తర నాట్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని బద్దిపెల్లి లతికను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ గుర్తింపు పొందడం గర్వకారణమని ప్రశంసించారు. చదువుతో పాటు నృత్యం వంటి కళా రంగాల్లో పిల్లలు రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.